# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

సంపుటి:01 | సంచిక:20 | బుధవారం | నవంబర్ 27, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




**భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య దేశాలకు దిక్సూచి**

- సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత

2



**ప్రత్యక్ష, ప్రగతిశీల పత్రమే.. "రాజ్యాంగం"**

2

పార్లమెంటు పాత భవనంలో రాజ్యాంగ దినోత్సవాలు



**ఆరు రాజ్యసభ స్థానాల ఉపఎన్నికలకు షెడ్యూల్ విడుదల**

2



**దేశంలో బీజేపీ రాజ్యాంగం అమలవుతోంది**

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విజయవాడలో షర్మిల పాదయాత్ర

2

**రఘురామ కేసు.. విజయ్ పాల్ అరెస్టుకు రంగం సిద్ధం !**

2

# అమరావతిలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం

**2029 నాటికి 5 లక్షల ఐటీ వర్క్ స్టేషన్లు**

**యువతలో నిత్యం నైపుణ్యం పెంచే కార్యక్రమం**

**స్టార్టప్‌లకు రూ.25 లక్షల వరకూ సీడ్ ఫండింగ్**

**నూతన ఐటీ పాలసీలో ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి సమీక్ష**



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర రాజధాని అమరావతిలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం నిర్మించాలని, ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. యువత భవిష్యత్ అంతా డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలి జెన్స్ వంటి నూతన టెక్నాలజీల పైనే ఆధారపడి ఉంటుందని చెప్పా రు. నాడు హైదరాబాద్‌లో ఐటీని ప్రమోట్ చేసేందుకు హైటెక్ సిటీ నిర్మించామని, ప్రస్తుతం డీప్ టెక్నాలజీతో ఉత్పన్నమయ్యే అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు.

**2029 కల్లా 5 లక్షల వర్క్ స్టేషన్లు :-**

నూతన ఐటీ పాలసీపై మంగళవారం తన కార్యాల యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఐటీ సంస్థలు, ఐటీ డెవలపర్లకు ఇవ్వాల్సిన ప్రోత్సాహంపైనా చర్చించారు. 2029 కల్లా రాష్ట్రంలో 5 లక్షల వర్క్ స్టేషన్లు, 2034 కల్లా 10 లక్షల వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్య మంత్రి ఆదేశిం చారు. కో-వర్కింగ్ స్పేస్‌లు, కార్యాలయ సముదాయాల నిర్మాణానికి అవసరమైన భూములు సబ్సిడీపై లీజుకి వ్వడం, సింగిల్ విండో విధానంలో మౌలిక వసతుల కల్పన కు అనుమతులు ఇవ్వడం, ఐటీ సంస్థలకు ఇండస్ట్రియల్ పవర్ టారిఫ్ కింద తీసుకురావడం వంటి అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్టార్టప్ పాలసీలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలకు రూ.25 లక్షల వరకూ సీడ్ ఫండింగ్ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

మిగతా 2లో

# సాయంత్రం 6 గంటల తర్వాత ఉద్యోగులు కార్యాలయాల్లో ఉండొద్దు

**-ఉద్యోగులకు చంద్రబాబు బంపర్ ఆఫర్..!**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చంద్రబాబు ఉద్యోగులకు ఈ బంపర్ ఆఫర్ ఇచ్చారు.రాష్ట్రంలో ఉద్యోగులంతా స్మార్ట్ వర్క్ చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల తర్వాత ఆఫీస్‌లో ఉండొద్దని వారికి సూచించారు. అలాగే తాను కూడా 6 గంటలకే సచివాలయం నుంచి వెళ్లిపోతానని వారికి తెలిపారు. ఉద్యోగులు హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలని వారికి చంద్రబాబు సూచించారు. గతంలో ఎక్కువ గంటలు ఆఫీసుల్లో ఉండి పనిచేసే సంస్కృతి ఉండేదని చంద్రబాబు ఉద్యోగులకు గుర్తుచేశారు.ఇప్పుడు అమల్లోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఇప్పుడు ఉద్యోగులకు ఎక్కువ సమయం ఆఫీసుల్లోనే ఉండి పనిచేయాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు తెలిపారు.

కాబట్టి సాయంత్రం 6 గంటల తర్వాత ఎవరూ ఆఫీసుల్లో ఉండొద్దనేది తన విధానంగా వివరించారు. రాష్ట్రంలో సచివాలయ ఉద్యోగులతో పాటు ఏ శాఖలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు అయినా ఎక్కువ గంటలు కష్టపడాల్సిన పనిలేదన్నారు. అలాగే స్మార్ట్ వర్క్ ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని కూడా ఉద్యోగులకు సూచించారు.

# ప్రమాదం కూడా పరిహాసమేనా..?



(కృష్ణ సింధు, ప్రజాభూమి ప్రతినిధి,క్రైం)

మానవుల దృష్టిలో పుట్టడం అంటే ఇంతకుముందు లేనిది ఏదో రావడం. గిట్టడం అంటే ఇప్పటి వరకు ఉన్నది పోవడం. రెండు వేరు వేరుగా కనపడుతున్నా కానీ పుట్టడం అన్నా గిట్టడం అన్నా రెండూ ఒకటే! ఎలా అంటే ఏదైనా ఒక వస్తువు తన పూర్వావస్థ ( అంటే ఇంతకు ముందున్న స్థితి )ని వదిలి ఉత్తరావస్థ ( అంటే ఇప్పటి స్థితిని వదిలి తరువాత స్థితి )ని పొందడాన్నే పుట్టడం అంటారు. గిట్టడం అంటే కూడా అదే అర్థం వస్తుంది. ఇప్పటి వరకు ఉన్నస్థితిని వదిలి దాని తరువాత స్థితికి వెళ్ళడాన్ని గిట్టడం అంటారు.మరి ఇవి కూడా తెలియని ఒక మేధావి తన పైత్యం తో చిలుక పలుకులు పలుకుతుంటే పాటల లోకం ఫక్కున నవ్వుకుంటుంది.ఓ గాయని పాటల కోసం ప్రాకులడుతూ పసికూన అని చూడకుండా పరిగెడుతుంటే ప్రమాదంలో ప్రాణాలు పొగుట్టు కుంది. ఆ ప్రాణం పోయిందని ఎన్నో ప్రాణాలు విల విల లాడి పోయి పరుగులు తీసి పసికూన పై ప్రేమ చూపించి ఆ పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కానీ ప్రక్కనే ఉన్న పడుచు కుర్రాడిని గొప్పలు చెప్పుకుంటూ ఆ పాప ఉన్నప్పుడు నా పాప నా పాప అని పై పై పలుకులు పలికిన ఆ నోరు ఆరోజు ఎక్కడికి పోయిందో తెలియదు. ఈయన రాకపోయిన ఆ పసికూన తిరిగిరాదు కానీ ప్రమాదాన్ని కూడా పరిహాసంగా పలుకుతుంటే పక్కన వారు కూడా పైసలకోసం ప్రాకులాడుతూ అయ్యో ఏమిటి ఇలా అని ఖండించలేని స్థితిలో ఉన్నారంటే కళామాతల్లి ఇలా ఎందుకు చేస్తుందో అర్థం కాని పరిస్థితి. ఒకడు మరణం ఒకడి జననం అన్నది పై వాడి దయ.

మిగతా 2లో

-పసికూన ప్రాణం పోతే పలకరింపు లేదు ..
-వయస్సు పోతే వాలిపోరని వాగుడు..
-యవ్వనస్తుడివి అవ్వు...యవ్వారాలు చేసుకో..
-ఏ ప్రాణము పోతే నీకెందుకు...
-పసికూనలపై పాడు మాటలేల..
-ఉన్నంత సేపు నా పాప అంటూ పట్టుకుని ఉంటివి..
-ప్రాణం పోయాక పాడు మాటలు లేల
-పెద్దమనిషి నంటూ నీకు నీకే కితాబు..
-నీ పైసలు ఉన్నంత వరకు నీ ఆర్భాటాలు...
-నీ రూపాయి లేదన్న రోజు నిన్ను పాపం అనికూడా అనరు..
-నీ పాటలు ..నీ పలుకులు .. నీ పనికిమాలిన చేష్టలు...
-ప్రాణ మన్నది పై వాడి దయ..
-అదేమీ షాపింగ్ మాల్ అంత ఈజీ కాదు ..

# ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష

**కాలరాయాలని చూస్తే ఓటుతో గుణపాఠం**

**అంబేద్కర్ ఆశాయాలు నెరవేరుద్దాం**

**- సమానత్వం సాధిద్దాం**

**వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవం నాటికి తెలుగువారిదే అగ్రపథం**

**ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తాం**

**- రాజ్యాంగాన్ని పూజిస్తాం**

**మా ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో స్వేచ్ఛాస్వాత్రంత్యం**

**రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష అని, మన రాజ్యాంగం ఎంతో ధృడమైనదని.. దానికి ఎవరూ ఏమి చేయలేరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అరాచకశక్తులు అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే ప్రజలు రాజ్యాంగం ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తమ ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పునర్జీవం వచ్చిందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం ఎన్నో అసమానతల నుంచి సమానత్వం దిశగా భారతదేశం అడుగులు వేస్తోందంటే దానికి రాజ్యాంగం నిర్దేశించిన మార్గంతోనే సాధ్యమవుతోందని చెప్పారు.

మిగతా 2లో

## గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించాం: పవన్ కల్యాణ్

న్యూఢిల్లీ: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తో ఆయన భేటీ కాసేపటి క్రితం ముగిసింది. సమావేశం ముగిసిన అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ... గజేంద్ర సింగ్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. గతంలో ఆయన జలశక్తి మంత్రిగా ఉన్నప్పుడు పోలవరం ప్రాజెక్టు కోసం ఎంతగానో సహకరించారని తెలిపారు. ఏపీ పర్యాటక రంగానికి సంబంధించి గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించామని పవన్ వెల్లడించారు. తమ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. గండికోటను ఇండి యన్ గ్రాండ్ కేనియన్ లా అభివృద్ధి చేయవచ్చని అన్నారు. రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని గజేంద్రసింగ్ ను కోరామని చెప్పారు.



## ప్రత్యక్ష, ప్రగతిశీల పత్రమే.. "రాజ్యాంగం"



న్యూఢిల్లీ:భారత రాజ్యాంగం ప్రత్యక్ష, ప్రగతి శీల పత్రం వంటిదని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ అన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పాత పార్లమెంట్ ప్రాంగణంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. ఈ వేడకుల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలు రాష్ట్రపతి ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సందర్భంగా ద్రౌపదీ ముర్మ మాట్లాడుతూ దేశ ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగానికి రాజేంద్ర ప్రసాద్, అంబేద్కర్ మార్గనిర్దేశం చేశారని కొనియాడారుర. రాజ్యాంగ రచనలో భాగస్వాములను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. మన రాజ్యాగం సజీవ, ప్రతతిశీల పత్రమని, దీన్ని ఆధారంగా చేసుకునే సమాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి లక్ష్యాలను సాధించగలిగామని అన్నారు.పేదలకు పక్కా గృహాలు అందించడంతో పాటూ మౌళిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో గణనీయమైన పరోగతిని సాధించామని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాజ్యాంగ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించిన 15 మంది మహిళల సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాష్ట్రపతి రాజ్యాంగానికి సంబంధించిన పుస్తకాలు, స్మారక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు.

## భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య దేశాలకు దిక్సూచి

### - సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
మన రాజ్యాంగం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ, సౌభ్రాతృత్వాలకు ప్రతీకని సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత రాజ్యాంగం అమల్లో ఉండి నేటికి 75 సంవత్సారాల అయ్యిందన్నారు. ఈ సందర్భంగా సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో మంగళవారం ఉద్యోగులతో ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు సంచాలకులు మాట్లాడుతూ సర్వమానవ సమానత్వాన్ని సహేతుకంగా నిరూపించిన సమతావాది అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోని అనేక రాజ్యాంగాలకు మన రాజ్యాంగం దిక్సూచి గా నిలుస్తుందన్నారు. స్వేచ ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాల పునాదులపై రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఈ చారిత్రాత్మక ఘటనలో ఉద్యోగులుగా మనం ఇందులో భాగస్వామ్యం కావడం మనందరికీ గర్వకారణమన్నారు.రాజ్యాం గ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో రాజ్యాంగానికి రూపకల్పన జరిగిందన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటంలో రాజ్యాంగందే కీలక పాత్ర అని అన్నారు. ప్రాముఖ్యత గల రాజ్యాంగ దినోత్సవాన్ని భావితరాలకు అందిం చాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ బి. పూర్ణ చంద్రరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎం. భాస్కర నారాయణ, వెంకట్రాజ్ గౌడ్, జీవీ ప్రసాద్, ఎకౌంట్స్ ఆఫీసర్ జీ. రమణయ్య, అధికారులు, ఆఫీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో బీజేపీ రాజ్యాంగం అమలవుతోంది

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విజయవాడలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఉత్తరప్రదేశ్, మణిపూర్ వంటి చోట్ల మైనారిటీలకు స్వేచ్ఛ లేదని అన్నారు. ఇంతమందిని ఊచకోత కోశారంటే.... దేశంలో లౌకికవాదమే ఉండకూడదని మోదీ, ఆర్ఎస్ఎస్ వాదులు చేస్తున్న కుట్రే కారణమని విమర్శించారు. దేశంలో బీజేపీ రాజ్యాంగం అమలవుతోందని వ్యాఖ్యానిం చారు. సమానత్వం ఉండాలని రాజ్యాంగం చెబుతుంటే, ఏమాత్రం అమలు చేయని పార్టీ బీజేపీ అని అన్నారు. "కొంతమంది చేతుల్లోనే మొత్తం డబ్బంతా ఉండాలి... వాళ్లకు అనుకూలమైన వ్యాపారస్తుల చేతుల్లోనే అన్ని వ్యాపారాలు ఉండాలి... అదానీ వాళ్ల మనిషి కాబట్టి అదానీని పదేళ్లలోనే ఆకాశానికి ఎత్తేయొచ్చు, అదానీ ఏ తప్పులు చేసినా విచారణే ఉండదు, అరెస్టులే ఉండవు. ఆఖరికి ఎఫ్ బీఐ వాళ్లయినా, అమెరికా వాళ్లయినా అదానీ దోషి అని ఆధారాలతో చూపినా ఒక్క ఎంక్వైరీ కూడా వేయరు. ఇదీ... బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగం! సామాజిక న్యాయం అని మన రాజ్యాంగం చెబుతుంటే... సామాజిక న్యాయం కాదు కదా... ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలను బీజేపీ, ఆర్ఎస్ఎస్ అసలు మనుషులుగానే చూడవు. ప్రజలను ఓట్లు వేసే యంత్రాలుగానే చూస్తారు. ఓట్ల కోసం వాడుకుంటారు. ఇప్పటికైనా ఆ వర్గాలకు న్యాయం చేయాలని, కులగణన చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నిసార్లు డిమాండ్ చేసినా కూడా ఇప్పటికీ కూడా ఆ వైపు అడుగులు వేయడంలేదు. అందుకు కారణం బీజేపీ రాజ్యాంగం. మేం కానీ, మా నాయకుడు రాహుల్ గాంధీ కానీ కులగణన జరగాలని డిమాండ్ చేస్తున్నాం. ఏ కులానికైనా, ఏ వర్గానికైనా వాళ్లకు అందాల్సిన సంక్షేమ పథకాలు అయితేనేమీ, వాళ్లకు అందాల్సిన ఉద్యోగ అవకాశాలు అయితేనేమీ, వాళ్లకు చట్టసభల్లో కల్పించాల్సిన అవకాశాలైతేనేమీ... కులగణన ద్వారానే అన్నింటిపైనా స్పష్టత వస్తుంది" అని షర్మిల పేర్కొన్నారు.

## ఆరు రాజ్యసభ స్థానాల ఉపఎన్నికలకు షెడ్యూల్ విడుదల

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
మరో ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించగా..ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రంలో వైసీపీ ఎంపీల రాజీనామాలతో ఖాళీ అయిన మూడు సీట్లకు ఉపఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా ఈసీ ఇవాళ షెడ్యూల్ విడుదల చేసింది. ఏపీతో పాటు ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యానాలోని ఒక్కో స్థానానికి కూడా ఈసీ రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ చేసింది.ఈసీ తాజా షెడ్యూల్ ప్రకారం ఏపీలో ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. వైసీపీ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ , బీద మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్య రాజీనామాలతో ఈ సీట్లు ఖాళీ అయ్యాయి. వీటికి నిర్వహించే ఉపఎన్నికల కోసం డిసెంబర్ 3న నోటిఫికేషన్ జారీ చేస్తారు. డిసెంబర్ 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అనంతరం డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన ఉంటుంది.డిసెంబర్ 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం డిసెంబర్ 20న మూడు రాజ్యసభ సీట్లకు పోలింగ్ నిర్వహిస్తారు. డిసెంబర్ 20 సాయంత్రం ఐదు గంటల నుంచి కౌంటింగ్ నిర్వహించి అదే రోజు ఫలితాలు కూడా ప్రకటిస్తారు.

## అమరావతిలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం

మొదటిపేజీ తరువాయి
నూతన ఐటీ పాలసీపై ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తన అభిప్రాయాలు వెల్లడించారు.

**ఐఐటీలతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) అనుసంధానం :-** రాష్ట్రంలో ఇన్నోవేషన్, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు అనుసంధానంగా రాష్ట్రంలో ఐదు జోనల్ ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుపై ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ, దక్షిణాంధ్ర, గోదావరి, ఉత్తరాంధ్ర.. ఇలా ఐదు ప్రాంతాల్లో జోనల్‌హబ్‌లకు కేంద్రంగా అమరావతిలో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' పనిచేయాలని చెప్పారు. 5 జోనల్ హబ్‌లకు దేశంలోని 25 ఐఐటీలను అనుసంధానం చేయాలన్నారు.

**ప్రతి నెలా నూతన ఉద్యోగాల కల్పనే లక్ష్యం :-** నెలకు రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని అన్నారు. పాలసీ ప్రకటన అనంతరం జిల్లా కలెక్టర్లు కూడా వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో రాష్ట్రంలో ఎంతమంది వర్క్ ఫ్రం హోం కింద పనిచేస్తున్నారో మదింపు చేయాలన్నారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో వర్క్ స్టేషన్ల ఏర్పాటుపై స్పష్టత వస్తుందన్నారు. వర్క్ స్టేషన్లకు వచ్చి పని చేసుకునే వారికి భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా స్కిల్ అప్‌గ్రేడ్ చేయాలన్నారు. గ్రామాల్లో నాలెడ్జ్ ఉన్న యువత మెండుగా ఉన్నారని, కానీ సరైన స్కిల్ లేకపోవడంతో రాణించలేకపోతున్నారని, ఆ మేరకు వారిలో నైపుణ్యం పెంపొందించాల్సి ఉందన్నారు.

**డెవలపర్లకు కేటగిరీల వారీగా రాయితీలు :-** ఐటీ సంస్థల కోసం మౌలిక వసతులు కల్పించే డెవలపర్లకు ఇచ్చే రాయితీలను ప్రభుత్వం మూడు కేటగిరీలుగా విభజించింది. కో వర్కింగ్ స్పేస్‌లు, నైబర్‌హుడ్ వర్కింగ్ స్పేస్‌లు, ఐటీ క్యాంపస్‌లకు వాటి సీట్ల సామర్థ్యం, కార్యాలయ సముదాయం విస్తీర్ణానికి అనుగుణంగా సబ్సిడీలు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. కో వర్కింగ్ స్పేస్‌కు సబ్సిడీ పొందాలంటే కనీసం 100 సీట్ల సామర్థ్యం కానీ, 10 వేల చదరపు అడుగుల కార్యాలయ సముదాయం ఉండాలి. అలాగే నైబర్‌హుడ్ వర్కింగ్ స్పేస్‌కు పది సీట్ల సామర్థ్యం కానీ, వెయ్యి చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ తప్పనిసరి. ఐటీ క్యాంపస్‌కు వచ్చేసరికి 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రూ. 30 కోట్ల టర్నోవర్ కానీ కనీసం 100 మందికి ఉద్యోగాలు కల్పించే ఐటీ సంస్థలకు ప్రోత్సాహకాలు ఇచ్చేలా తుది ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## రఘురామ కేసు.. విజయ్ పాల్ అరెస్టుకు రంగం సిద్ధం !

CID మాజీ అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్ కు ఊహించని షాక్ తగిలింది. CID మాజీ అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్ అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్నారట ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసులు. ఉదయం నుంచి ఇప్పటి వరకు CID మాజీ అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్ ను విచారించిన పోలీసులు....అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్నారట.రఘురామ కృష్ణంరాజు కస్టోడియల్ కేసులో ముద్దాయిగా ఉన్నాడు CID మాజీ అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్. గత విచారణలో ఆయనను ఎన్ని ప్రశ్నలు అడిగినా గుర్తు లేదు, తెలియదు, మరిచిపోయా అంటూ సమాధానం ఇచ్చారట CID మాజీ అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్.ముందస్తు బెయిల్ కోసం విజయ్ పాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించగా నిరాకరించిన కోర్టు..కీలక ఆదేశాలు ఇచ్చింది. దింతో CID మాజీ అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్ కు ఊహించని షాక్ తగిలింది. CID మాజీ అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్ అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్నారట ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసులు.

## ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష

మొదటిపేజీ తరువాయి
సమాజంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో నడుచుకోవాల్సి ఉందన్నారు. భారత రాజ్యంగ దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అతి గొప్ప రాజ్యాంగం మనది : ముఖ్యమంత్రి మాట్లాడుతూ 1949 నవంబరు 26న భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 సంవత్సరాలు పూర్తయ్యిందని, ఇంతటి శుభదినం మనందరికీ ఎంతో విశిష్టమైందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని దీని రచనకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సారథ్యంలోని 299 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ రచనా సంఘం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి ఒక గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిందని గుర్తు చేశారు. అమెరికా, బ్రిటన్, రష్యా, కెనడా, జపాన్ వంటి పలు దేశాల రాజ్యాంగాలను పరిశీలించి వాటిలో ఉత్తమమైన అంశాలను తీసుకుని ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. రాజ్యాంగ రచనలో నీలం సంజీవరెడ్డి, టంగుటూరి ప్రకాశం పంతులు, ఆచార్య ఎన్జీ రంగా, దుర్గాభాయ్ దేశ్ ముఖ్ వంటి 11 మంది తెలుగువారు కీలకపాత్ర పోషించారన్నారు. అంతేగాక దేశం గర్వించేలా పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించారని సియం ఈ సందర్భంగా గుర్తు చేశారు. భవిష్యత్ సవాళ్లకు తగ్గట్టుగా రాజ్యాంగ రచన :భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే ఊహించి అందుకనుగుణంగా తీసుకోవాల్సిన అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ముఖ్యంగా సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందాలనేది రాజ్యాంగం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. అంబేద్కర్ పేర్కొన్నట్టు రాజ్యాంగం ఎంత గొప్పదైనా దానిని అమలు చేసే వ్యక్తులు చెడ్డవారైతే దానివల్ల సమాజానికి చెడే జరుగుతుందని చెప్పారు. ప్రాథమిక హక్కుల్ని సైతం గతంలో ఎలా కాలరాశారో మనం చూశామని గడిచిన ఐదేళ్ళ పాలనే ఇందుకు నిదర్శనమని సియం పేర్కొన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేయడం కూడా రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని తెలిపారు. విధ్వంసం నుంచి విముక్తి :రాజ్యాంగం ఇచ్చిన అధికారాన్ని ప్రజల కోసం ఉపయోగించాలి తప్ప వ్యక్తిగత స్వార్ధ ప్రయోజనాలకు వినియోగించకూడదని అన్నారు. గత ఐదేళ్లలో వ్యవస్థలన్నీ విధ్వంసానికి గురయ్యాయని, ఆన్లైన్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన జీవోలను రహస్యంగా ఉంచారని మరలా మన ప్రభుత్వం పారదర్శకంగా అన్ని జీఓలను ఆన్లైన్లో ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని సియం చెప్పారు. వందేళ్ల వేడకల్లో తెలుగువారిదే మొదటి స్థానం :2047 నాటికి మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్ళు పూర్తవుతాయని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా ఏపీలో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించామని ముఖ్యమంత్రి అన్నారు. ఆనాటికి తెలుగువారు దేశంలోనూ, ప్రపంచంలోనూ మొదటి స్థానంలో ఉండాలన్నదే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. అంతేగాక తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ ని దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని చెప్పారు. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను సంపన్న, ఆరోగ్య, సంతోషకర (Wealth, Health, Happy) రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్య ఆశయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశంలో పాల్గొన్న అందరితో రాజ్యాంగ పీఠిక పఠనం చేయించారు.కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి శాఖమాత్యులు నారా లోకేష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. అలాగే మంత్రులు ఎస్. సవిత, పి. నారాయణ, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవి కుమార్, బిసి జనార్ధన రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు, అనంతరాము, ముఖ్య కార్యదర్శులు ముకేష్ కుమార్ మీనా, శశి భూషణ్ కుమార్, హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు కార్యదర్శులు, శాఖాధిపతులు, సచివాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదం కూడా పరిహాసమేనా..?

మొదటిపేజీ తరువాయి
అంటే చేతపడులు ఉన్నాయని అంటున్నారు అలా అయినా ఆయుస్సు పుట్టినది గిట్టుకు టైం రానిది ఏమి కాదన్నది భగవతానుగ్రహం పొందిన వారి మాట.షాపింగ్ మాల్ లాగా కొనడం పడేయడం అనుకుంటే పొరపాటన్నది తెలుసా లేక తెలియని అజ్ఞానమా...తెలిసినా పొగరా అన్నది అంతా ఆ పై వాడికి తెలియాలి. అసలు మరణం అంటే ఏమిటీ ఎందుకు మరణాన్ని చూసి మనిషి భయపడుతున్నాడు అంటే...మరణానికి మరొక మారుపేరు "మార్పు".

మార్పుని మనందరం చాలా సహజంగా స్వీకరిస్తాం. కానీ మరణం అనే పదాన్ని వాడగానే చాలా భయపడి పోతూ వుంటాం. మానవునికి జీవించివున్నప్పుడు ఆరు దశలున్నాయి. వీటినే "అవస్థాషట్కము" అని అంటారు. అవి 1. పుట్టుట, 2. ఉండుట, 3. పెరుగుట, 4. మారుట, 5. క్షీణించుట, 6. నశించుట. దీనినే భగవద్గీతలో రెండవ అధ్యాయం సాంఖ్యయోగము 13వ శ్లోకంలో నాలుగు అవస్థలుగా చెప్పారు.జీవికి బాల్యము, యౌవనము, వార్ధక్యము, మరియు దేహాంతర ప్రాప్తి అను నాలుగు అవస్థలు కలవని. ఇవన్నియూ మార్పులే అని. మనిషి, బాల్యము పోయి, యౌవనము వచ్చినప్పుడు, దుఃఖించుట లేదు, యౌవనముపోయి, వార్ధక్యము వచ్చినప్పుడు దుఃఖించుటలేదు, కానీ వార్ధక్యము పోయి మరణం ఆసన్నమైనప్పుడు మాత్రము దుఃఖపడుతూ, భయం పొందుతూ ఉంటాడు.

మనిషి, మనిషిపై అతిగా మమకారం, బంధాన్ని పెంచుకోవటంవల్ల భౌతిక వస్తువులు, సుఖాలపై ప్రీతిని, మోహాన్ని, బంధాన్ని అతిగా పెంచుకోవటంవల్ల తాను ప్రేమిస్తున్నవి తాను అనుభవిస్తున్నవి సుఖాన్ని ఇస్తున్నవి ఇక ఉండవేమో అన్న ఆలోచనే మరణంపై భయాన్ని కలుగచేస్తుంది.భూమి పుట్టి ఇంతకాలమైనా ఇన్ని మరణాలు చూసినా మనిషికి ఈ మృత్యు భయం వీడకపోవటానికి కారణం 'మోహం' మహాభారతంలోని అరణ్యపర్వంలో యక్షుడు, ధర్మరాజుని ప్రపంచంలో అన్నిటినిమించి ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటని అడుగుతాడు! అందుకు ధర్మరాజు ప్రాణులు ప్రతిరోజూ మరణిస్తూ ఉండడం చూస్తూ కూడా మనిషి తానే శాశ్వతంగా ఈ భూమి మీద ఉండి పోతాననుకోవటమే ఆశ్చర్యమని చెబుతాడు! మృత్యువుని గురించి నచికేతుడు యమధర్మరాజుని అడిగి తెలుసుకోవడానికి ప్రయత్నించాడు.

అది 'కఠోపనిషత్' గా ప్రసిద్ధి చెందింది. ఇక భగవద్గీతలో కూడా దీన్ని గురించి చెప్పబడింది. దాని ప్రకారం - ఏది అభౌతికమైనది అంటే.'ఆత్మే' అభౌతికమైనది. దీనికి చావు పుట్టుకలు ఉండవు. ఈ ఆత్మ దేహధారణ చేస్తే 'జీవాత్మ' అవుతుంది. 'జీవాత్మ' దేహత్యాగం చేస్తే 'ఆత్మ'గా మిగిలిపోతుంది. పాంచభౌతికమైన శరీరం మరణించిన తర్వాత భూతత్వం. భూమిలోను అగ్నితత్వం. అగ్నిలోను, జలతత్వం, జలములోను వాయుతత్వం. వాయువులోను శబ్దతత్వం. ఆకాశంలోను లయమౌతాయి. ఇదీ క్లుప్తంగా గీత చెప్పింది. నాకు అన్నీ తెలుసు అన్న మనిషికి అసలు ఏమీ తెలియదు అనే ఒక నానుడిని మీరు కూడా వినే ఉంటారు. నేను భగవదానుభూతిని పొందాను, ఆధ్యాత్మిక వికాసం అంటే ఏమిటో నాకు తెలుసు అని ఎవరైనా అంటే దానర్థం స్టేషన్ కు వెళ్ళటానికి నాకు దారి తెలుసు సుమా అని. స్టేషన్ ఒక స్థిర ప్రదేశం దీన్ని చేరుకోవటానికి అనేక మార్గాలున్నాయి. ఈ రోజుల్లో ఒక్కక్క మార్గానికి ఒక్కక్క గురువు ఉన్నాడు. నిజానికి వాళ్ళు చెబుతున్ననాకు తెలుసు నేను చూసాను అంటే వాళ్ళు ఏదో చూసారు ఆ చూచినదానికి కట్టుబడి ఉన్నారు.

వాళ్ళంతా గతంలోనే ఉన్నారు. గతం కాలంలో కరిగి పోతుంది. అది సజీవమైంది. స్టేషన్ లాగా అది స్థిరమైన ప్రదేశం కాదు. మృత వస్తువు అంతకన్నా కాదు. విశ్వాసం నిజం కాకపోవచ్చు, అదే సత్యం కాదు కూడానేమో. కొంతమంది భగవంతుని విశ్వసించవచ్చు, కొంతమంది విశ్వసించక పోవచ్చు. ఎవరి విశ్వాసంలో వారికి ప్రామాణికత లుంటాయి. మన ఆలోచనలకు అనుగుణంగా మనం విశ్వాసాలను ఏర్పరుచుకున్నాం. మరి ఇంతకూ నిజం ఏమిటో ఎలా తెలుస్తుంది? నిజం తెలుసుకోవాలంటే మనసు స్వేచ్ఛగా ఉండాలి. విశ్వాసం, అవిశ్వాసం ఈ రెండింటిలోను దానికి తావులేదు. నిరంతరమూ అన్వేషించటమే సత్యాన్ని తెలుసుకోవటానికి మార్గం ఏదో ఒక మార్గంలో అన్వేషించాలి. ఆ మార్గం తప్పైతే మరో మార్గం! మరణభయాన్ని విశ్లేషించి చూస్తే మరణించేటపుడు పొందవలసిన దేహబాధ పెట్టే భయం కన్న మరణం తరువాత నేను మిగలను అనే విషయం తెచ్చే భయమే ఎక్కువ అని తేలుతుంది.

ఇన్ని గ్రహించిన తర్వాత మనిషి ఎదుటి వారి మనస్సును, అంతరాత్మ పరమార్థాన్ని తెలుసుకోగాలుగుతున్నాడా.. ఇదే అందరూ గమనించి అవసరమైనప్పుడు ఒకలా అవసరం లేదు...ఇక ఆ అవసరం ఉన్నా అవకాశాలు లేకుండా పోయినప్పుడు అవకాశవాద మాటలు అమాట్లాడితే ఆవేశంగా ఉన్నా ఆవేదన తో ఆలోచించి అడుగులు వేసిన రోజు ఆ భగవంతుడు ఆలోచన చేస్తాడన్నది ఆ పరమాత్మ పై ఉన్న అపార నమ్మకం.ఇది అనుసరిస్తే ఆయుస్సు ఉంటుందా పోతుందో అనేది అంగడిలో సరుకు కాదన్నది అవగతమవుతుందని అర్థమయితే చాలు...

అక్టోబర్,



# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలి

## - కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్.

ప్రజాభూమి,బుట్టాయిగూడెం.



ద్వారకాతిరుమలలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ డిమాండ్ చేశారు. స్థానిక పత్రికలకు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కేవీపీఎస్ ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఏ ఫ్రాన్సిస్ ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల పంచాయతీలో గల అంబేద్కర్ పార్కులో 15 సంవత్సరాలు క్రితం ఆవిష్కరించబడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని సంఘ విద్రోక్షక్తులు ధ్వంసం చేయడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను గుర్తించి వాళ్ళపైన పీడీ యాక్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, రాజ ద్రోహం కేసు, మర్డర్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని భారత ప్రజలందరూ ఉత్సాహంగా జరుపుకుంటున్న సమయంలో ఇలాంటి ఉన్మాద చర్యలు జరగటం బాధాకరమన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయటం అంటే భారత రాజ్యాంగాన్ని అవమానించటమేనని, ఇలాంటి పిరికిపంద చర్య పునరవత్వం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని దళిత ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయని చెప్పారు. ఈ ఉద్యమం ఉధృతం కాకుండా దోషులను వెంటనే అరెస్టు చేయాలని దోషులను కఠినంగా శిక్షించాలని దళిత ప్రజా సంఘాలు కోరుకుంటు న్నాయని చెప్పారు

## అభయ ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు

ప్రజాభూమి, వేలేరుపాడు



కార్తీక మాస సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం మంగళవారం సందర్భంగా భూదేవిపేట అభయాం జనేయస్వామి ఆలయంలో పూజారి నందీశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, గంధం తదితర వివిధ పూజా ద్రవ్యలతో ఆంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భారీ ఎత్తున స్వామివారికి తమలపాకులతో పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజాదికాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాద్ వితరణ జరిపించారు. అనంతరం అన్న సమారాధన చేశారు. ఆలయంలో పలు నూతన పనులు చేపట్టి రంగులతో ఆలయాన్ని అలంకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థంభాద్రి ఆసుపత్రి వైద్యులను సన్మానించి మామిడి రాజు కుటుంబ సభ్యులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండల కేంద్రం రేకపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మామిడి రాజుని ప్రాణాలతో కాపాడిన ఖమ్మం పట్టణంలోని స్థంభాద్రి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హర్ష తేజ, డాక్టర్ నవ్యశ్రీ లలిత లను మామిడిరాజు కుటుంబ సభ్యులు మంగళవారం సన్మానించారు. ఇటీవల మామిడి రాజు కారులో ప్రయాణిస్తుండగా స్పృహ కోల్పోయి అపస్మారక స్థితికి చేరుకున్నారు వెంటనే కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రైవేట్ వైద్యశాలలో చూపించగా అక్కడి నుంచి ఖమ్మం రిపోర్ట్ చేశారు వెంటిలేటర్ ఉన్న అంబులెన్స్ ని భద్రాచలం తెప్పించి ఖమ్మం తీసుకొని వెళ్లారు అక్కడ ఒక ప్రైవేటు వైద్యశాల వద్ద డ్యూటీ డాక్టర్ చూసి ఆల్రెడీ మృతి చెందాడని ఇంటికి తీసుకొని చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులు డిక్లరేషన్ ధ్రువ పత్రం కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్ళే సమయంలో అంబులెన్స్ డ్రైవర్ సి పి ఆర్ చేయగా పల్స్ అందటంతో, ప్రభుత్వ ఆసుపత్రి నైట్ డ్యూటీ డాక్టర్ ప్రాణంవున్నట్లు నిర్ధారించారు. అక్కడ వెంటిలేటర్స్ ఖాళీ లేనందువల్ల దగ్గర లోని ఖమ్మం స్థంభాద్రి హాస్పిటల్ కి వెళ్ళగా కార్డియాలజిస్టు డాక్టర్ హర్ష తేజ బృందం అత్యవసర చికిత్స అందించి తిరిగి 12 గంటల లోపు కళ్ళు తెరిపించారు. 24 గంటల లోపు స్పృహలోకి వచ్చేలా డాక్టరు హర్ష తేజ విశేష కృషి చేశారు. మామిడి రాజు ప్రాణం కాపాడిన ఖమ్మం స్తంభాద్రి ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని, అదే విధంగా అంబులెన్స్ లో అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ చేసి కొన ఊపిరి ఊదిన మహిశ్రీ అంబులెన్స్ డ్రైవర్ కట్టప్ప స్వామి దంపతులకు మామిడి రాజు వారి కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు. ఏంతో సాహసం చేసి వైద్యం అందించిన స్థంభాద్రి ఆసుపత్రికి అక్కడి వైద్య సిబ్బందికి ఎప్పుడు రుణ పడి ఉంటానని మామిడి రాజు తెలిపారు.

## ఘనంగా జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవి కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం వైఎస్ఆర్ సభాభవనం నందు ఎంపిటిసి పద్మా జయ లక్ష్మీదేవి, వైకాపా సీనియర్ నేత పద్మా రెడ్డి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ తమ అభిమాన నేత, వేంపల్లె మండల అభివృద్ధికి కృషి చేసిన జడ్పీటీసీ ఎమ్.రవి కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషకరమన్నారు. దివంగత వైఎస్ రాజారెడ్డి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ల కాలం నుంచి మండలాభివృద్ధే తన లక్ష్యంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన ఘనత జడ్పీటీసీ రవి కుమార్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. అలాగే గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో వేంపల్లె మండలాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. అలాంటి నేత అడుగు జాడల్లో నడిచి మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన పుట్టిన రోజును ఇలాంటి మరిన్ని జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు భారతీ, బాబాషరీఫ్, మాజీ ఎంపీటీసీ హబిబుల్లా, కోఆప్షన్ సభ్యుడు అస్సానయ్య, వార్డు సభ్యుడు ముత్యాల అంజీ, వైకాపా నాయకులు నిసార్ బాషా, కమతం రాజా, రామ్మోహన్ రెడ్డి, రమణ పాల్గొన్నారు

## శ్రీ ప్రతిభ విద్యాలయలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు ఆదేశాలతో ప్రధానోపాధ్యాయులు దాకే సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని, సమానత్వం,సామాజిక న్యాయం మరియు వ్యక్తిగత హక్కుల సూత్రాలు రాజ్యాంగంలో పొందుపరచబడ్డాయని తెలియజేసి,విద్యార్థిని విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించి, రాజ్యాంగ వజ్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్క పౌరుడు కొనసాగించాలి

### మఠం మండల పాత్రికేయులు- ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజా పుత్ర బ్రహ్మంగారి మఠం:



భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తిని రాజ్యాంగ భావనలను ప్రతి పౌరుడు కొనసాగించాలని బ్రహ్మంగారి మఠం మండలం పాత్రికేయులు తెలియజేశారు 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో భాగంగా బ్రహ్మంగారిమఠంలోని స్థానిక ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్దదైన లిఖితపూర్వక రాజ్యాంగం భారత రాజ్యాంగం అని దీనిని ప్రతి పౌరుడు అందులోని భావాలను కొనసాగించాలని వారు తెలియజేశారు.అనంతరం సిపిఎం మండల కమిటీ కార్యవర్గ సభ్యులు గండి సునీల్ కుమార్ సిపిఎం కమిటీ సభ్యులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు,రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా బ్రహ్మంగారి మఠం మండలంలోని మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో ఎంపీడీవో వెంగ ముని రెడ్డి అధ్యక్షతన రాజ్యాంగం అమలు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం స్థానిక గోవిందమాంబ బాలికలు ఉన్నత పాఠశాలలో సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు లెక్కల కొండారెడ్డి అధ్యక్షతన రాజ్యాంగ అమలు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి అంబేద్కర్ వేషధారణతో విద్యార్థుల ఆకట్టుకున్నారు. స్థానిక వీరబ్రహ్మ జూనియర్ కళాశాలలో రాజ్యాంగం అమలు దినోత్సవం సందర్భంగా బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి విద్యార్థిని విద్యార్థుల చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.మండల ఎమ్మార్పీఎస్ నాయకులు జ్ఞానేశ్వర్,నారాయణ,జగన్, వైఎస్ఆర్సిపి నాయకులు జోగయ్య, తెలుగుదేశం మండల ఉపాధ్యక్షులు శీలం నరసింహులు గౌడ్ రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని వారు తెలియజేసారు

## జీడిపిక్కల ఫ్యాక్టరీ తెరిపించాలంటూ మోకాళ్ల పై ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం చిన్నింపేటలో ఉన్న జీడిపిక్కల ఫ్యాక్టరీ ని ఈ నెల 16 తేది న అర్ధాంతరంగా నిలిపి వేసిన దానిని వెంటనే తెరిపించి కార్మికుల కుటుం బాలను వీధిన పడకుండా కాపాడా లంటూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మోకాళ్లపై కూర్చుని ధర్నా చేసారు . ఈ సందర్భంగా సిఐటియు ప్రతిపాడు మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 16న జీడిపిక్కలు ఫ్యాక్టరీని అర్ధాంతరంగా మూసివేశారన్నారు. ఫ్యాక్టరీ మూసివేయడంతో వివిధ గ్రామాలకు చెందిన 409 మంది కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. ఫ్యాక్టరీని తెరిపించాలని గత పది రోజులుగా అనేక విధాల నిరసన చేపట్టిన, అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు కంట చక్రధర్, కర్రీ రాజా, కాకర ప్రసాద్, వనము దుర్గాప్రసాద్, ఎ రామదుర్గ, సిహెచ్ గోవింద్, వై రమేష్, జి వీరబాబు, ఎస్ జయలక్ష్మి, వై శివ వరలక్ష్మి, కె కృష్ణవేణిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు ఉన్నారు.

## వీరబాబు మృతి తీరని లోటు-ప్రత్తిపాడు వర్తక సంఘ అధ్యక్షుడు అనంతపల్లి శ్రీనివాస్

### షాపులు మూసివేసి సంతాపం తెలిపిన వర్తక సంఘ సభ్యులు

ప్రజా భూమి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు వర్తక సంఘ వ్యాపారస్తుల్లో ఒకరైన యర్రా వీరబాబు మరణం తీరని లోటని వర్తక సంఘం అధ్యక్షులు అనంతపల్లి శ్రీనివాస్ అన్నారు.కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో వర్తక సంఘానికి చెందిన కిరాణా షాప్ యజమాని యర్రా వీరబాబు అకాల మృతి చెందడంతో వర్తక సంఘ అధ్యక్షులు అనంతపల్లి శ్రీనివాస్ పిలుపుతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా షాపులు మూసేసి సంతాపం తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబాబు అంతిమయాత్ర ముగిసే వరకు వర్తక సంఘ వ్యాపారులు అందరూ కలిసి షాపులు మూసేయాలని నిర్ణయించుకున్నామని,ఆయన మృతి మా అందరికీ తీరని లోటని,ప్రత్తిపాడు వర్తక సంఘం తరపున వీరబాబు కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

## 28న నక్కపల్లిలో ప్రజాదర్బార్: కొప్పిశెట్టి వెంకటేష్

### హాజరుకానున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత

ప్రజా భూమి నక్కపల్లి



ఈ నెల 28న నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నిర్వహించే 4 గంటల వరకు ప్రజాదర్బార్లో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పాల్గొంటారని వెంకటేష్ తెలిపారు. వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని,నియోజకవర్గ ప్రజలు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

## శ్రీ విరాట్ విశ్వఖర్మ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘము అత్యవసర సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం శ్రీ కుక్కుటేశ్వర ఆలయం నందు శ్రీ విరాట్ విశ్వఖర్మ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘము గౌరవఅధ్యక్షులు పుట్ట భాస్కర సంఘ అధ్యక్షులు పెంటపాడు మాతబాబు ఆధ్వర్యన అత్యావసర సమావేశము జరిగింది.ఆ ఈ సమావేశంలో ముఖ్యమైన కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు సంఘ సభ్యులు హాజరైన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దలు బ్రహ్మశ్రీ దువ్వాడ రాంబాబు, బ్రహ్మశ్రీ గాడి కృష్ణ,దువ్వాడ శ్రీను,కొమ్మోజు ప్రసాద్,దువ్వాడ సూరిబాబు, రాయోజీ సూరిబాబు గుండముక్కల నాగేశ్వరరావు చుట్టియోజు ప్రసాదు విచ్చే శారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘము యొక్క సమస్యలు జిల్లా సంఘం వారికి వివరించగా దానికి జిల్లా సంఘం నాయకులు గౌరవ అధ్యక్షులు సంఘ అధ్యక్షులు స్పందించి వివరణ ఇవ్వగా రౌతులపూడి మండలం పెద్దలు సభ్యులు సంతోషించి మా సంఘము యొక్క విని సమస్యలకు అందుబాటులో ఉండాలని కోరగా జిల్లా సంఘం వారు తప్పనిసరిగా అందుబాటులో ఉంటామని అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు విదుపర్తి గాయత్రి,పిఠాపురం మండల అధ్యక్షులు ద్వారపూడి సత్తిబాబు కొత్తపల్లి మండలం అధ్యక్షులు నాగేశ్వరరావు,మురారి గండేపల్లి మండలం ప్రచార కార్యదర్శి మండా బ్రహ్మజి కాకినాడ జిల్లా ఇంద్రపాలెం గౌరవ సలహాదారులు అరిపి కాకినాడ జిల్లా మహిళా ఉపాధ్యక్షులు జవ్వాది మని మునినాడ బ్రహ్మాజీ హాజరయ్యారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామ శివారు ఒక ప్రైవేటు ఆసుపత్రిలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స నిమిత్తం ఆసుపత్రి తరలించగా గుండెపోటుతో మరణించాడని వైద్యులు తెలిపారు. జగ్గంపేట మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన చింతల శ్రీను ( 45) రోడ్డు ప్రమాదంలో గాయ పడి చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరాడు. వైద్యులు అతన్ని ఆపరేషన్ నిమిత్తం తరలించగా ఆపరేషన్ థియేటర్ కి వెళ్లిన కొద్ది నిమిషాల్లో గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అయితే ఆస్పత్రి నిర్లక్ష్యం వల్లే మృతి చెందాడని కుటుంబ సభ్యులు బంధువులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని మృతుని బంధువులు పట్టుబట్టారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

ప్రజాభూమి గండేపల్లి

గండేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు 75 సంవత్సరములు పూర్తి అయిన సందర్భముగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అధికారులు రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ ను చేయించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో కర్రి చంద్ర రావు, ఎంఈఓ నాయక్, హౌసింగ్ ఏఈ బి రాంబాబు, ఏపిఎం పి సన్యాసి రావు, ఏ పీ ఓ ఆర్ గంగా భవాని, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ పార్వతి, సీనియర్ అసిస్టెంట్ స్వర్ణలలిత, ఈసీ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

ప్రజాభూమి, వి.ఆర్.పురం

చింతూరు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం 75వ భారత రాజ్యాంగ దినోత్సవంనీ ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రత్న మాణిక్యం తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో తొలుత భారత రాజ్యాంగ పితమహుడు డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాల్లో పెద్ద రాజ్యాంగం అని, 395-ఆర్టికల్స్, 8 - షెడ్యూల్స్, 22 -భాగాలుగా మూల రాజ్యాంగం నిర్మించబడిందన్నారు. 26 నవంబర్ 1949లో రాజ్యాంగాన్ని ఆమోదించారాని, 26 జనవరి 1950 నుండి అమలుచేసారన్నారు. 26 జనవరి 1930లో లాహోర్ సమావేశంలో జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్యాన్ని ప్రకటించుకుంది,



ఆరోజుకు ప్రాముఖ్యతను కల్పించడం కోసం 26 జనవరి 1950లో అమలు చేయడం జరిగిందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎమ్ శేఖర్ మాట్లాడుతూ రాజ్యాంగం కుల, మత, వర్గ, ప్రాంతీయ విచక్షణ లేకుండా భారతీయులందరికి సమాన హక్కులు, అవకాశాలను రాజ్యాంగం కల్పించిదన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాదిపతి ఎస్ అప్పనమ్మ మాట్లాడుతూ ప్రవేశిక యొక్క ప్రాధాన్యతను, రాజ్యాంగానికి ప్రవేశిక ముందుమాటగా ఏ విధంగా పరిగణలోకి వస్తుందో తెలియజేసారు. అనంతరం రాజ్యాంగ పీఠికకు సంబంధించిన ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. వెంకట్రావు, ఆర్.సిహెచ్ నాగేశ్వరరావు, కె. శకుంతల, జి. హారతి, కె. శైలజ, కె. శ్రీదేవి, కె. శ్రీలక్ష్మి, జి.సాయికుమార్, ఎన్. రమేష్,బి. శ్రీనివాసరావు, పి. సుభద్ర, ఎస్.మూర్తి, వి.శీనయ్య, సంగం నాయుడు తదితర అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

## పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



మన ప్రజాస్వామ్యం యొక్క విశేషమైన ప్రయాణాన్ని మరియు మన వ్యవస్థాపక సూత్రాలు మరియు రాజ్యాంగ విలువలు యొక్క శాశ్వతమైన వారసత్వాన్ని ప్రతిబింబించే మైలురాయి, భారత రాజ్యాంగం ఆమోదించబడిన 75 సంవత్సరాల జ్ఞాపకార్థం చారిత్రకమైన సంవత్సర పొడవునా ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించిందని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు.రాజ్యాంగ దినోత్సవం 26 నవంబర్ 2024 ఈ వేడుకలు "హమారా సంవిధాన్,హమారా స్వాభిమాన్" అనే ప్రచార ట్యాగ్లైన్ లో నిర్వహించబడుతున్నాయి. మరియు రాజ్యాంగ నిర్మాతల సహకారాన్ని గౌరవించడం మరియు దానిలో పొందుపరిచిన ప్రధాన విలువలను పునరుద్ఘాటించడం దీని లక్ష్యంఅని ఆయన అన్నారు.

# అన్ని వర్గాలను పైకి తీసుకురావడమే అంబేద్కర్ ధ్యేయం

## సామాజిక కార్యకర్త నాగరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



దేశ ప్రజలకు సామాజిక, ఆర్థిక, సమన్యాయాన్ని అందించుటకు... అట్టడుగు వర్గాల వారికి.. స్వేచ్ఛ, సమానత్వాన్ని, హోదాని, రిజర్వేషన్ల సౌకర్యాలు కల్పించుటకు.. రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహోన్నత వ్యక్తి... భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,, ప్రతి విద్యార్థి రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించుకోవాలని సామాజిక కార్యకర్త బొంతు నాగరాజు స్వామి పిలుపునిచ్చారు. నేడు వంకవాడు కూడా వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు పాఠశాల ప్రధానాచార్యులు ఎంవి ఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన " భారత రాజ్యాంగ దినోత్సవం" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి బొంతు నాగరాజు స్వామి పుష్పమాలవే సి నివాళులర్పించారు. నేటి పాలకులు, యువత విద్యార్థులు కూడా భారత రాజ్యాంగ ప్రతిని చదవాలని .,, రాజ్యాంగ ఉల్లంఘన చర్యలను నిరోధించి,భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్రతిన బూ నాలని ఉపాధ్యాయులు వేదుల జనార్దన్ రావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కే గౌరీ శ్రీ, వి. కామేశ్వరి, పి. అమల.. విద్యార్థి ధర్మతేజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాభూమి,టి.నరసాపురం.




మండలంలోని క్రాంతి నికేతన్, విజన్ యు.పి స్కూల్, శ్రీ సాయి సూర్య హైస్కూల్ ల లో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించబడింది. అ. ర. సం రాష్ట్ర కార్యదర్శి బి. ఎన్. సాగర్ పై పాఠశాలలోని కార్యక్రమాలలో పాల్గొని, విద్యార్థినీ విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠికను చదివించారు. ఈ కార్యక్రమంలో విజన్ యు. పి స్కూల్ కరెస్పాండెంట్ పురం. శ్రీనివాస్, శ్రీ సాయి సూర్య హైస్కూల్ కరెస్పాండంట్ కంచర్ల పవన్ కుమార్, వివిధ పాఠశాలల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మరియు దాదాపు వెయ్యికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె. దివ్య శ్రీ, జె. భావన, జి. తులసి ప్రియా, జి. షర్మిళ తదితరులు "చట్టం ముందు అందరూ సమానులే " అనే అంశం పై చర్చ వేదిక నిర్వహించారు. ఎన్. ఉదయ్ శ్రీ, డి. మేరీ నిత్య, కె. నాగ శ్రీ, సి హెచ్ చందు తదితరులు అభ్యుదయ గేయాలాపనాలు చేసారు.

# కె కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాభూమి, కామవరపుకోట




స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు ఎన్ ఎస్ ఎస్ మరియు పొలిటికల్ సైన్స్ విభాగముల సంయుక్త అధ్వర్యంలో 75 వ "రాజ్యాంగ దినోత్సవం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సి పి డి సి కార్యదర్శి జి కేశవరావు రాజ్యాంగ ప్రాముఖ్యత గూర్చి వివరించారు. అనంతరం ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జంగారెడ్డిగూడెం సి ఎస్ టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ ప్రసాద్ బాబు రాజ్యాంగ విలువలను ప్రతీ ఒక్కరు అనుసరించాలని పేర్కొన్నారు. అనంతరం అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు రాజ్యాంగ పీఠిక చదవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు, జంగారెడ్డిగూడెం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డాక్టర్ ఎన్ ప్రసాద్ బాబు, సి పి డి సి మెంబెర్స్ మరియు అధ్యాపకులు డాక్టర్ జి శ్రీనివాసరావు, ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# డిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాలలో మంగళవారం నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ముందుగా బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ మద్రి వేంకటేశ్వర రావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులకు భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులు, అవకాశాలను వినియోగించుకుని ప్రయోజకులు కావాలని అన్నారు. ప్రిన్సిపాల్ డా. మనేంద్ర రావు విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు శ్రీను, హిస్టరీ అధ్యాపకులు శ్రీనివాస్, జువాలజీ అధ్యాపకులు వేంకటేశ్వర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు.

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతావనిలో భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడడంలో రాజ్యాంగమే కీలక పాత్ర పోషిస్తుందని అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంలో రాజ్యాంగ నిర్మాతలైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణులు, స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అని ఎంపీ పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ఫర్ చిల్డ్రన్' పేరుతో ప్రత్యేకంగా ఒక పుస్తకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి విద్యార్థులకు అందించబోతుందని ఎంపీ తెలిపారు. ప్రాథమిక హక్కులు, ఇతర అంశాల గురించి విద్యార్థి దశ నుండే సులభంగా అర్థం అయ్యేలా చెయ్యడమే ఈ పుస్తకం లక్ష్యం అని ఎంపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఏలూరు మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, కొయ్యలగూడెం మండల పార్టీ అధ్యక్షుడు పారేపల్లి నరేష్, గొల్ల బాబ్జి, సింగవరపు ప్రేమ్ కుమార్, ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని పటిష్టంగా అములు చేయాలి

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ప్రపంచంలో అత్యున్నత పెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం అని, దానిని ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్ అన్నారు. భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా మంగళవారం పోలవరం అంబేద్కర్ సెంటర్ వద్ద డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలనీ ప్లకార్డు లతో నిరసన చేపట్టారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్, పోలవరం నిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు గుడెల్లి వెంకట్రావు లు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ మోడీ హయాంలో దేశ ప్రజాస్వామ్యంకు పెను ప్రమాదం వాటిల్లిందన్నారు.రాజ్యాంగంకు విరుద్ధంగా దేశంలో ఒకే ఎన్నిక (జమిలి )పేరుతో ముందుకొచ్చిందన్నారు. ఇప్పటికి ఒకే దేశం ఒకే పన్ను అంటూ జి ఎస్ టి తీసుకొచ్చిందని, సామాన్యులు వినియోగించే పెట్రోల్, డీజిల్ మాత్రం జి ఎస్టిపరిధిలో లేకపోవడం బాధాకరం అన్నారు.దేశంలో రోజురోజుకి నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా ఉన్న ఉద్యోగాలు తీసివేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అదానికి చెందిన స్మార్ట్ మీటర్ల ఏర్పాట్లను ఆపాలనిఅన్నారు.ఉపాధి హామీ పాత బకాయిలు విడుదల చేయాలని, పనికి పనిముట్లు, టెంట్ వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచమని, నాణ్యమైన కరెంట్ ఇస్తానని హామీ ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలపై విద్యుత్ ఛార్జిల భారం మోపడం దారుణమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విద్యుత్ చార్జీల పెంపును విరమించుకోవాలని లేనిపక్షంలో మళ్ళీ విద్యుత్ పోరాటం పునరావృతం అవుతుందని హెచ్చరించారు.నిత్యావసర ధరలు తగ్గించాలని,చౌక డిపోలు ప్రజాపంపిణీ వ్యవస్థ లో 16రకాల సరుకులు సబ్సిడీ పద్ధతిలో ఇవ్వాలన్నారు. ఆయా రంగాలలో స్కీమ్ వర్కర్ లుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించి,కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కారం చేయకుంటే ప్రజలే బుద్దిచెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బొరగం భూచంద్రరావు,ఎస్ సాయికృష్ణ, టి శాంతి,వీరయమ్మ, గోకూరి రామకృష్ణ, ముత్యాలమ్మ, సున్నం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు..

# తెలుగుదేశం పార్టీపై సాక్షి పత్రికలో రాసిన వార్త అవాస్తవం

## అమరవరవు అశోక్, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు

ప్రజాభూమి, ఏలేరుపాడు



వేలేరుపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ మాట్లాడుతూ నిన్న మాజీ ఎంఎల్ఏ తెల్లం బాలరాజు కొమ్రరాజు రాంబాబు మరియు కొంతమంది వ్యక్తులను పరామర్శించిన అనంతరం వారీ స్పందనగా సాక్షి దినపత్రికలో ప్రచురించిన వార్త అంతా అబద్దాల పుట్టా అని వాస్తవానికి జరిగింది, ఒకటైతే దానిని వక్రీకరిస్తు వార్త రాశారని, మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వైన్ షాపు లాటరిలో దక్కించుకుంది వైసీపీ నేతలేనని, కొమ్రరాజు రాంబాబు అనే వ్యక్తి వైన్ షాపు వైసిపి వారిది అని ఇక్కడ అంతా నేను చెప్పినట్లు జరగాలని షాపు చుట్టుపక్కల ఏర్పాటు చేసిన తినుబండారాల షాపుల విషయంలో బెదిరింపులకు గురిచేసి,షాపులు పికించి వేయటం జరిగింది. సదరు విషయమై రాంబాబు నీ పోలీస్ స్టేషన్ కు కూడా తీసుకువెళ్ళటం జరిగింది అని అనంతరం సాయంత్రం బయటకు వచ్చిన రాంబాబు అనే వ్యక్తి కాపు కాచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పై బీరు సీసాలతో దాడి చేసి గాయపరచటం జరిగింది. పోలీసులు చట్ట ప్రకారమే అన్ని కోణాల్లో దర్యాప్తు చేసిన అనంతరం దాడిలో పాల్గొన్న వారిని అరెస్టు చేయటం జరిగిందని, అదేవిధంగా వైన్ షాపుల విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా చూసుకున్నా అధిక శాతంలో లాటరీ పద్ధతిలో షాపులు వైసిపి వారికే దక్కాయి అని, వైసిపి ప్రభుత్వంలో ఇసుక, మద్యం అన్ని అక్రమ వ్యాపారం చేశారనిఅన్నారు. మా కూటమి ప్రభుత్వంలో అన్ని పారదర్శకంగా జరుగుతున్నాయని ఘర్షణకు సంబంధించి ఆధారాలు మీ వద్ద లేకపోతే మేము అందజేస్తామని, మాజీ ఎంఎల్ఏ గా మీకు అవగాహన లేని విషయాలపై మీ నాయకులు చెప్పిన మాటలు నమ్మి ఇటువంటి స్టేట్మెంట్లు ఇచ్చి మీ స్థాయిని తగ్గించుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమం లో కురిమెల్ల సుధాకర్, నాగేశ్వరరావు, చాపర్ల శ్రీను, ఆకుల దొరబాబు, పాల్గొన్నారు.

# మద్ది ఆంజనేయ స్వామిని దర్శించుకున్న శాసనసభ్యులు చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి, జంగారెడ్డిగూడెం



జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మద్ది ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహంతో ముందుకు సాగాలని కోరుకున్ననని చెప్పారు. ఏ విధమైనటువంటి ముందుకు సాగాలని దీవించాలని కోరుకున్నానని చెప్పారు. ప్రధాన కార్యదర్శి కరాటం సాయి , జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము ,పూచికపాడు సత్యనారాయణ రాజు ,జనసేన నాయకులు కోన కుమార్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సమస్యల వెల్లువ

ప్రజాభూమి,వేలేరుపాడు

స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుండి పలు సమస్యలపై అర్జీలు వెల్లువెత్తాయి. జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారిణి ఎం.వి. రమణ, ఏలూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ముక్కంటిఆధ్వర్యంలో భూమి, తదితర ప్రజాసంబంధిత సమస్యలపై పరిష్కార చర్యలు కోసం మంగళవారం గ్రీవెన్స్ కార్యక్రమం చేపట్టారు.ఈఇద్దరి అధికారులను వేలేరుపాడు మండల తెలుగుదేశం అధ్యక్షులు అమరవరపు అశోక్,పార్టీ నాయకులు కలిసి మండలంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వలన ముంపుకు గురవుతున్న నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. మండలం లోని జగన్నాథపురం, రేపాకగొమ్ము గ్రామాల పరిధిలో నివాస గృహాల విలువలకు సంబంధించి జాబితా నుండి తొలగించబడిన వారిని వెంటనే జాబితాలో పొందుపరచాలని కోరారు. మండలంలో అన్ని అర్హతలు ఉండి ఆర్ & ఆర్ వ్యక్తిగత ప్యాకేజీ విషయంలో అనర్హులుగా ప్రకటించిన వారికి ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాలు ఖాళీ చేసే నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు అందరికీ ఆర్ & ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని వేదిక దృష్టికి తీసుకువచ్చారు. మండలంలో ఉన్న మిగులు భూములు కూడా సర్వే చేసి భూనష్ట పరిహారం అందజేయాలని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఇంటివిలువలు భారీగా తగ్గించి, అవార్డు పాస్ చేయటం వలన నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆ సమస్యను వెంటనే పరిష్కరించి, నిర్వాసితులు చేస్తున్న త్యాగాలను పరిగణనలోకి తీసుకుని నిర్వాసితులందరికి న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు కోరుతూ వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కట్టం రాంబాబు, ముఖ్య నేతలు నూపా శ్రీరాములు, గొంది నాగేశ్వరరావు, కురిమెళ్ల సుధాకర్, అమరవరపు వెంకన్న, శావిలి సుభాష్ చంద్రబోస్, ఛాపర్ల శ్రీను, చందా కనకారావు, కుక్కునూరు సత్యనారాయణ, ఉన్నారు.



# ఆదివాసులకు పట్టాలు ఇవ్వాలి!

## అమరుల సంస్మరణ సభలో ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం డిమాండ్

ప్రజాభూమి, టి.నర్సాపురం,



టి.నర్సాపురం మండలం మద్రిగూడేం పంచాయతీ పరిది సున్నపురాల్లపల్లేలో ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం జిల్లా కార్యదర్శి భాస్కర్ అధ్యక్షతన కామ్రేడ్ సత్తిరాజు సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. ముందుగా కామ్రేడ్ సత్తిరాజు స్మారక స్తూపం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు జెండా ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సత్తిరాజు మద్రిగూడేం ప్రాంతంలో రాజీలేని పోరాటం చేసి భూస్వాముల కుట్రలను తిప్పికొడుతూ వందలాది ఎకరాల భూములను ప్రజల పరం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.సుమారు మూడు దశాబ్దాలుగా మద్రిగూడేం ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం ఆద్వర్యంలో సాదించిన భూములకు పట్టాలు మంజూరు చేయాలి అనేక సార్లు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అనేక కార్యక్రమాలు చేపట్టి అధికారుల,రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెల్లిన నేటికి సమస్య పరిష్కారంలో ఒక్క అడుగు ముందుకు పడకపోవడం సిగ్గు చేటుగా అభివర్ణించారు. ప్రజా సమస్యలే పరిష్కారం అనే నినాదంతో అధికారం చేపట్టిన నేటి కూటమి ప్రభుత్వం అయినా ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేసి,వ్యవసాయానికి రుణాలు ఇచ్చి ఆదివాసుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. అలాగే టి నరసాపురం మండలాన్ని ITDA పరిధిలోకి చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం నాయకులు బి.రమేష్, కొండా రాము,బాబురావు, పిడిఎస్యు(V)రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, శ్రీకాంత్,మరియు ఆరు గ్రామాల ముఖ్యులు పోటా రామరావు,కుర్సాం నిరిక్షణరావు, కూజా లోకేషు, వీరస్వామి, నాగేశ్వరరావు, కాటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

# అరబిందో,దివీస్‌లకు ఉద్యమ సెగలు : డిమాండ్లపై కోన గ్రామాలు పట్టు

ప్రజా భూమి తుని

పరిశ్రమలను స్వాగతిస్తాం...కానీ పొల్యూషన్ నియంత్రణ తప్పని సరి. పరిశ్రమలు లక్ష్మణ రేఖ దాటితే పలాయనం చిత్తగించాల్సిందే.ఇదే మా విధానం..మా అభిమతమని తొండంగి మండలంలోని తీర గ్రామాల ప్రజలు కుండబద్దలు కొడుతున్నారు.ఇప్పుడున్న దివీస్,అరబిందో మాటున పొల్యూషన్ భూతం తమ బతుకులను చిదివేసేలా ఉన్నాయని, విషతుల్య వ్యర్థాలు కోన మనుగడకే ప్రశ్నార్థకంగా మారాయని ఆందోళన వెలిబుచ్చుతున్న కోనలోని అద్దరిపేట నుంచి చోడిపిల్లిపేట వరకు ఉన్న గ్రామాలు చిగురుటాకులా వణుకుతున్నాయి అరబిందో,దివీస్ తమకిచ్చిన మాటలు హామీలను ఆవిర వేస్తున్నాయని ఎయిర్ పొల్యూషన్ వల్ల రోగాల బారిన పడుతున్నామని త్రాగునీరు విషతుల్య



మవుతుందని ఇదే పరిస్థితులు కొనసాగితే కోన ఉనికే లేకుండా పోతుందని భయాందోళనల్లో ఉన్న తీర గ్రామాల ప్రజలు తిమిరంతో సమరానికే సిద్ధమవుతున్నాయి.
కయ్యానికి కాలు దువ్వడం లేదని తీరు ప్రాంత పరిరక్షణ,తమ బిడ్డలకు భవిష్యత్తు చూపాలన్నదే ఈగ్రామాలన్నింటి ప్రధాన డిమాండ్.ఉద్యమ దిశగా పయనిస్తున్న తీరగ్రామాల పెద్దలు ఇవాళ పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణికి వినతిపత్రం అందజేశారు.జిల్లా మత్స్య కార సంఘం అధ్యక్షుడు కోడా వెంకటరమణ,మండల టిడిపి అధ్యక్షుడు చొక్కా అప్పారావు, మాజీ జడ్పీటీసీ చొక్కా కాశీ,మట్ల మసలయ్య,అంగులూరి సుధాకర్, చొక్కా మణికుమార్,సూరాడ రాంబాబు, దిండు, కాలిబోయిన చంద్రరావు, కొయ్య మల్లేష్,మనిమల కొండబాబు,బడే మంగ తదితరుల ఆధ్వర్యంలో కోన గ్రామాల ప్రజలు ఆర్డీవోకి తమ డిమాండ్లు మొరపెట్టుకున్నారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి మత్స్య కారుడికి నెలకి 15వేలు,విద్యావంతులయిన వారికి ఉద్యోగ కల్పన, గ్రామాలకు మౌళిక వసతులు, విద్యా వైద్య వంటి సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.

# డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

ప్రజా భూమి జగ్గంపేట



తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం జగ్గంపేట సెంటర్లో నిర్వహన ఈరోజు డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన కిర్లంపూడి జనసేన నాయకులు ఎల్లపు దొరబాబుని యోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట లో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ అన్నదాన కాంటీన్ కు కిర్లంపూడి గ్రామానికి చెందిన జనసేన నాయకులు ఎల్లపు దొరబాబు గారు ఈరోజు డొక్కా సీతమ్మ క్యాంటీన్‌కి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ గారు హాజరై స్వయం గా భోజనాలు వడ్డించడం జరిగింది.ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 400 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎల్లపు దొరబాబు,రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు, గంధం శ్రీనివాస్,దొడ్డా శ్రీను, గోకేడ ప్రసాద్,మొగిలి గంగాధర్,కాయల మణికంఠ, పాలెం బాబీ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి
పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో భారత రాజ్యాంగాన్ని నవంబర్ 26 వ తేది నాటికి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్థానిక శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంధాలయం నందు రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటూ రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ డా. బాబు రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ నిర్మాణ కమిటీ సభ్యులు కృషిని స్మరించుకొన్నారు.మనం రాసుకొన్న రాజ్యాంగాన్ని మనందరమూ కట్టుబడి ఉండాలని తీర్మానం చేసుకుందాం. ఈ కార్యక్రమంలో కొండేపూడి శంకరరావు, పెమ్మరాజు రామచంద్రరావు, అల్లవరపు నగేష్, రాయుడు శ్రీను, ఈగల త్రిమూర్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నివారణ, లైంగిక వేధింపులపై అవగాహన. ముఖ్య అతిథిగా కౌన్సిలర్ దుర్గారాణి

ప్రజా భూమి గండేపల్లి .



గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామం లో జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ వున్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం వద్ద బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గా రాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల బాలికలకు బాలల హక్కులు,లైంగిక వేధింపులు,బాలల చట్టాలు,మంచి స్పర్శ, చెడు స్పర్శ, బాలల హెల్ప్ లైన్ 1098 గురించి తెలియజేశారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేసినట్లు అయితే బాల్య వివాహం నిర్మూలన చట్టం ప్రకారం 2 సంవత్సరాల జైలు శిక్ష, 1 లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశం ఉంది అని తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవివి సత్యనారాయణ, జిఎంఎస్ కే మౌనిక, పోలీస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు


## ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు హెచ్చరిక.

ప్రజా భూమి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలోని ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం పోలీస్ స్టేషన్ల పరిదిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఒకరికి వారం రోజులు జైలు శిక్ష ప్రత్తిపాడు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కాటం భాను విధించినట్లు ప్రత్తిపాడు సకల ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు మంగళవారం తెలిపారు. అదేవిదంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ మరో 6 గురికి ఒక్కొక్కరికి 10,000/- చొప్పున, మొత్తం 60,000 రూపాయిల జరిమానా విధంచడమైనదన్నారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారికి ఇది ఒక హెచ్చరిక అని, అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు. ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ లను ఏలేశ్వరం ప్రత్తిపాడు అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తామని ప్రత్తిపాడు సి.ఐ బి సూర్య అప్పారావు తెలిపారు.

# గండే చిన్న కాశీ ఆధ్వర్యంలో కోటి దీపాల కాంతుల్లో శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయం



ప్రజా భూమి జగ్గంపేట

పవిత్ర కార్తీకమాసంలో దీపారాధనకు ఎంతో ప్రాముఖ్యత ఉందని గండే చల్లారావు,గండే అచ్యుత ఆనందరావు,గండే కాశీ విశ్వనాథ్ అన్నారు.కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో గండే కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో కోటి దీపోత్సవం నిర్వహించారు.ఈ మహోత్తర కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి జ్యోతుల మణి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ పురోహితులైన ముత్య నరేష్ గండే చల్లారావు,రామతులసి,గండే అచ్యుత ఆనందరావు,దుర్గ అనూషలచే ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కోటి దీపోత్సవం కార్యక్రమం ప్రారంభించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్తీక దీపాలను వెలిగించారు.కోటి దీపాల కాంతుల్లో ఆలయం శోభాయామానంగా మెరిసిపోవడంతో గ్రామ ప్రజల ఆనందాలకు అవధులు లేకుండా పోయింది. ఈ సందర్భంగా గండే చిన్న కాశీ మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈ మహా యజ్ఞం తలపెట్టామని, సహకరించిన ప్రతి ఒక్కరికి మా కుటుంబం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

# పుష్కరకాలవ గట్టున భారీ అన్న సమారాధన వేలాదిగా భక్తుల హాజరు

## - 6,000 మంది అన్న ప్రసాదం స్వీకరణ

## - భారీగా స్తంభించిన ట్రాఫిక్ ట్రాఫిక్ క్లియర్ చేసిన పోలీసులు

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక గుర్రంపాలెం రోడ్ లో గల పుష్కర కాలవ గట్టున వినాయక స్వామి, అయ్యప్ప స్వామి, కుమారస్వామి, నాగేంద్ర స్వామి ఆలయాల వద్ద పవిత్ర కార్తీక మాసం సందర్భంగా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా భక్తులు తరలి రావడంతో గుర్రంపాలెం రోడ్డు కిక్కిరిసిపోయింది. ట్రాఫిక్ జాం ఏర్పడగా పోలీసులు వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ సందర్భంగా మల్లేపల్లి నాగదేవత ఆలయం పూజారి మాట్లాడుతూ ఇక్కడ నాగదేవత స్వయంభువిగా ఏర్పడిందని ఇక్కడే పుట్ట ఏర్పాటు చేసుకోవడం నాగేంద్రుడు అటు ఇటు తిరగడం చూసినటువంటి కోన రాజు కుటుంబం ఇక్కడ వినాయక స్వామి,అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్యస్వామి, నాగేంద్ర స్వామి ప్రతిష్టాపనకు అంకురార్పణ చేసి దినదిన ప్రవర్ధ మానంగా సంకల్ప బలం తోడవడంతో ఈరోజు ఎంతటి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఇది ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో పౌర్ణమి వెళ్లిన తర్వాత ఒక మంచి రోజున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. కార్తీక మాసం నెల రోజులు ఇ క్కడ స్వాములు, భవానీలు వివిధ మాలదారులందరూ ఈ పుష్కర కాలవలో స్నానం చేసి స్వామివార్లను దర్శనం చేసుకుంటున్నారని ఇక్కడ మహిమ కల దేవతలు వెలిశారని సంతాన భాగ్యం, కళ్యాణం మీరు కోరుకున్న కోరికలు సిద్ధిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ప్రాంత ప్రముఖులు జగ్గంపేట పుర ప్రజలు, జగ్గంపేట పరిసర ప్రాంత ప్రజలు సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నామని 6000 మంది భక్తులు విచ్చేసి అన్న ప్రసాదం స్వీకరించరని తెలియజేశారు.

# వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తీర్థకావిడ ఉత్సవం

## స్వామిని దర్శించుకున్న వెన్న శివ, బాబి

ప్రజాభూమి శంఖవరం :





కత్తిపూడి పంతం వారి కొత్త కొత్తూరులో గల శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాలదారుల ఆధ్వర్యంలో వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తీర్థకావిడి ఉత్సవం జరిపించారు. తీర్థకావిడి ఉత్సవంలో భాగంగా తొలుతగా పల్లకిలో ఉత్సవమూర్తిని ఉంచి,సుందరంగా తీర్థకావడిలు అలంకరించి అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు తమ శిరస్సులపై కలశాలతో గ్రామోత్సవం నిర్వహించారు. పల్లకిలో స్వామివారి ఉత్సవమూర్తికి స్థానిక టిడిపి నేత వెన్న శివ పూజలు నిర్వహించారు. తీర్థకావిడి ఉత్సవం గ్రామంలో ప్రజలకు కనువిందు చేసింది. అనంతరం ఆలయం వద్ద ఉత్సవమూర్తికి అభిషేకాలు నిర్వహించి, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, ఉత్సవ కమిటీ చైర్మన్లు, గాబు గంగాధర్, కేలంగి హరినాథ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది కార్తీక మాసంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాలదారులు నిర్వహించే తీర్థకావిడి ఉత్సవం గ్రామ ప్రజలకు, భక్తులకు కన్నులు పండువగా జరుగుతుందని, స్వామిని కొలిచే భక్తులకు ఆరోగ్యం, సంతాన ప్రాప్తి, కలుగుతుందని స్వామి అనుగ్రహం అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. భక్తులకు ఆలయ కమిటీ మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్, కంచిబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వారాహిమాతకు ప్రత్యేక పూజలు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ గోకవరం రోడ్డు లో పోలవరం కాలువ గట్టుమీద వెలసినటువంటి శ్రీ వారాహి మాత అమ్మవారిని దర్శించుకున్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా అమ్మవారికి తుమ్మలపల్లి రమేష్ చీర, గాజులు అందచేసారు.ఈ కార్యక్రమం లో జగ్గంపేట మండల అధ్యక్షులు మరిసే రామకృష్ణ,రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, మాదారపు వీరబాబు,గోకేడ ప్రసాద్, గంధం శ్రీనివాస్, కాయల మణికంఠ, పాలెం బాబీ ఇతరులు పాల్గొన్నారు

# పాత్రికేయులకు వెన్ను, దన్ను ఏపీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే

## - ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు

ప్రజాభూమి జగ్గంపేట




జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో మాణిక్యం కాంప్లెక్స్ వద్ద మంగళవారం ఏపీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు అడబాల వీరభద్రరావు(ఏవి ఆర్), కార్యదర్శి తణుకు రామచందర్రావు(పండు) ఆధ్వర్యంలో నియోజకవర్గ మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ కుమార్, రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్ కె మున్ని హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రస్తుత రోజుల్లో పాత్రికేయులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముందు పాత్రికేయ వృత్తికి న్యాయం చేసే విధంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తే పాత్రికేయ వృత్తికి న్యాయం చేసిన వారవుతామన్నారు. అందరూ కలిసిమెలిసిగా ఉండి మన వృత్తికి చెడ్డపేరు తీసుకురాకుండా ఉండే విధంగా ప్రతి ఒక్కరు వ్యవహరించాలన్నారు. అప్పుడు ప్రజాప్రతినిధులు, ప్రజలు మనల్ని గౌరవిస్తారని తెలిపారు. యూనియన్లకు అతీతంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తుందని ఎవరికి ఏ విధమైన ఇబ్బందులు కలిగిన వారిని మన సంఘం తరపున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. అటువంటిది 17 సంవత్సరాల నుంచి ఎంతోమందికి భరోసాగా నిలిచిన యూనియన్ ఏపీడబ్ల్యూజేఎఫ్ అన్నారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ వారి వారి ఇబ్బందులు జిల్లా నాయకులు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. త్వరలో కూటమిగా ఉండి ఇబ్బందులను వైదొలగించే విధంగా తమ వంతు కృషి చేస్తానని జిల్లా నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆంధ్రజ్యోతి నాయుడు మహా న్యూస్ సతీష్, వట్టూరి వీరబాబు, కృష్ణ అడబాల సుబ్బన్న, సభ్యులు 6టీవీ పండు, పెన్ పవర్ అనిల్, ప్రజాసాక్షి సూరిబాబు.తదితరపాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# జెడ్ రాగంపేట లో పొలం పిలుస్తోంది



ప్రజా భూమి గండేపల్లి

గండేపల్లి మండలం తాళ్ళూరు, జెడ్ రాగంపేట గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమ%శీ% నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండలం వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ-24-25 వరి నారు మడి యాజమాన్యం మరియు శనగ విత్తే సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు.ఉద్యాన అధికారి లావణ్య మాట్లాడుతూ పామాయిల్ అధిక దిగుబడులు పొందడానికి చేపట్టవలసిన చర్యలు ను వివరించారు. ఈకార్యక్రమంలో ఏఈవో చంద్రమౌళి, విఏఏ సురేఖ, ప్రుద్వీరాజు, మరియు రైతులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన :ముదునూరి




ప్రజాభూమి శంఖవరం :

శంఖవరం మండలం వజ్ర కూటం గ్రామం లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం వెంకటేశ్వర స్వామి దివ్య కళ్యాణం భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్తలు కీర్తి సూర్యనారాయణ, సత్యవతి దంపతులు ఈ మహెూన్నత కళ్యాణ కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళీకృష్ణ రాజు పాల్గొని స్వామి, అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ మర్యాదలతో ముదునూరిని సర్పంచ్ వైసిపి నాయకుడు సకురు గుర్రాజు ఆహ్వానించారు. ముదునూరి మురళీకృష్ణ రాజు స్వామి అమ్మ వార్లకు పూజలు నిర్వహించారు. ముదునూరి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవంగా వెంకటేశ్వర స్వామి కొలవబడుతున్నాడని, భక్తులచే,అనాధ రక్షకుడిగా, ఆర్తజన దీక్ష దక్షుడిగా కోలవబడుతున్నాడని, స్వామి, అమ్మవార్ల కళ్యాణానికి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, మాగాపు శివ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన

ప్రజాభూమి గండేపల్లి

గండేపల్లి మండలం కె గోపాలపురం గ్రామం నందు ఆయిల్ ఫామ్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహి%శీ%చారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డీజీఎం ఏఎస్ ప్రకాష్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటలను వేసుకోవడం మూలంగా అధిక లాభాలను పొందవచ్చని,ఆయిల్ ఫామ్ పంట యొక్క ప్రాముఖ్యత,ప్రత్యేకతలు, ఉద్యానశాఖ రాయితీలు,కంపెనీ రైతులకు కల్పించే సదుపాయాలు గురించి వివరించడం జరిగింది. పంటను ఆశించే చీడ పీడలు మరియు వాటి యాజమాన్య పద్ధతులు గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది జివివిఎస్ దుర్గా ప్రసాద్, వి నరేష్ ,వి బాలాజీ, కెవివి ప్రసన్న,బి దుర్గా ప్రసాద్,కె స్వామి, విఏఏ వల్లి, రైతులు ఏ బాల సుబ్రహ్మణ్యం,ఏ పార్థసారధి, కె రామాంజనేయులు, ఆయిల్ ఫామ్ రైతులు పాల్గొన్నారు.



## వైసిపి పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి,రామచంద్రపురం.
రామచంద్రపురం పట్టణంలో గల వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలో భారత రాజ్యంగ దినోత్సవం వేడుకను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రామచంద్ర పురం వైఎస్ఆర్సీపీ నియోజక వర్గ ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ , మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి , రామచంద్రపురం మండలం ఎంపీపీ అంబటి భవాని, పంపన సుబ్బారావు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను, రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా చేసిన అంబేద్కర్ ఆలోచన విధానాన్ని పాలవురు సందర్భంగా గుర్తు చేసి కొనియాడారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలో పలువురు వైఎస్ఆర్సిపికి చెందిన వైస్ చైర్మన్ , కౌన్సిలర్స్, సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో శ్రీ అభయాంజనేయ స్వామికి మంత్రి సుభాష్ ప్రత్యేక పూజలు

### - వేలాదిమందితోభారీఅన్న సమారాధన.



ప్రజాభూమి,రామచంద్రపురం.
కార్తీక మాసం ఆఖరి మంగళ వారం కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీఅభయ ఆంజనేయ స్వామి దీపా రాధన కార్యక్రమంతో పాటు భారీ అన్నదాన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హాజరై శ్రీ అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్య క్రమంలో కమిటీ సభ్యులు అణ్యం శ్రీను , కొత్తపల్లి కొండ, ఆకుల పండు, కూటమి శ్రేణులు చంద్రు వీర్రాజు చౌదరి,అంగర కృష్ణ , తోట కృష్ణ, అంగర శ్రీను ,దాసరి బాబులు, శాఖా సాయిబాబు, పలివెల రాజు, పలివెల తాతబ్బాయి, బసవా శ్రీను,డేగల సతీష్, సలాది వీర భద్ర రావు , నానాజీ , పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి దీపాల కాంతుల్లో శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయం

### గండే చిన్న కాశీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు

### కోటి దీపోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణి





ప్రజా భూమి కిర్లంపూడి
పవిత్ర కార్తీకమాసంలో దీపారాధనకు ఎంతో ప్రాముఖ్యత ఉందని గండే చల్లారావు,గండే అచ్యుత ఆనందరావు,గండే కాశీ విశ్వనాథ్ అన్నారు. కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో గండే కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో కోటి దీపోత్సవం నిర్వహించారు. ఈ మహోత్తర కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి జ్యోతుల మణి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ పురోహితులైన ముత్య నరేష్ గండే చల్లారావు,రామతులసి,గండే అచ్యుత ఆనందరావు,దుర్గ అనూషలచే ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కోటి దీపోత్సవం కార్యక్రమం ప్రారంభించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని దీపాలను వెలిగించారు. కోటి దీపాల కాంతుల్లో ఆలయం శోభాయామానంగా మెరిసిపోవడంతో గ్రామ ప్రజల ఆనందాలకు అవధులు లేకుండా పోయింది. ఈ సందర్భంగా గండే చిన్న కాశీ మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈ మహా యజ్ఞం తలపెట్టామని, సహకరించిన ప్రతి ఒక్కరికి మా కుటుంబం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

## క్వార్టర్లీ పరీక్షలు మార్కులు ఆధారంగా ఉత్తీర్ణత మెరుగుపడేలా చర్యలు చేపట్టండి.

### కళాశాలల ప్రిన్సిపల్ లను ఆదేశించిన కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ
జిల్లా లోని జూనియర్ కళాశాల్లో చదువుతున్న విద్యార్థుల విద్యా బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టి క్వార్టర్లీ పరీక్షలు మార్కుల ఆధారంగా ఉత్తీర్ణశాతం మెరుగుపడేలా కళాశాలల ప్రిన్సిపలలు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లాలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాలులతో క్వార్టర్లీ పరీక్షల ఉత్తీర్ణశాతం, అపార్ నమోదు ప్రక్రియలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నాయని, ఈ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియెట్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థుల విద్యా బోధనలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంటర్మీడియట్ క్వార్టర్లీ పరీక్షల ఫలితాల ఆధారంగా చేసుకుని పబ్లిక్ పరీక్షల్లో మరింత ఎక్కువ ఉత్తీర్ణ శాతం సాధించే దిశగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ సబ్జెక్టులు వెనుకబడిన విద్యార్థులపై మరింత దృష్టి సారించాలన్నారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా అపార్ నమోదును త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని మండలాల్లో పుట్టిన తేది, పేరు తదితర వివరాలు తప్పుగా నమోదుకావడం వల్ల వాటిని సరిచేసి ఆధార్ ను అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఐఈవో జీజీకే.నూకరాజు, వివిధ కళాశాలలో ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.




# భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది!

### నేటి యువతకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి కావాలి. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్.



ప్రజాభూమి,రామచంద్రపురం.
భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వంటిదని, రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ప్రతి ఇంట్లో రాజ్యాంగాన్ని ఉంచుకుని మన చట్టాలు,హక్కులు పట్ల అవగాహన పెంపొందించు కోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రపురంలో బ్యాంక్ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి సుభాష్ పూలమాలలు వేసి, నివాళులు, జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం శు భాకాంక్షలు తెలిపారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా ఉండి మన దేశానికి రాజ్యాంగాన్ని అందించారన్నారు. రాజ్యాంగం అంటే కేవలం రాత ప్రతి కాదని,ఒక జాతి జీవన విధానమని దేశమంతటికి నిరంతర చైతన్య స్ఫూర్తి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన సందర్భాన్ని గుర్తు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికి ఆదర్శనీయుడని కొనియాడారు. భారతదేశ అతిపెద్ద రాజ్యాంగాన్ని డాక్టర్ అంబేద్కర్ 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు శ్రమించి రాశారని, దేశం, ప్రజల పట్ల ఆయనకున్న బాధ్యత గొప్పది అన్నారు. ప్రపంచ దేశాల్లోనే అతిపెద్ద రెండో రాజ్యాంగంగా మన దేశానికి గుర్తింపు వచ్చిందన్నారు. ఐక్యరాజ్యసమితి సైతం అంబేద్కర్ ను అపర మేధావిగా గుర్తించి ఆయన పుట్టిన రోజు ఏప్రిల్ 14న "నాలెడ్జ్ డే" గా ప్రకటించి, జరుపు కోవటం భారతదేశానికి గర్వకారణం అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదంతో సమాజంలో వెనుక బడిన వర్గాలకు భరోసా ఇచ్చారన్నారు. రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికి సామాజిక, ఆర్థిక, ప్రజాస్వామిక ప్రాథమిక హక్కులు కల్పించారని మంత్రి సుభాష్ అన్నారు. డాక్టర్ అంబేద్కర్ జ్ఞానం అద్భుతం, అనితర సాధ్యమని, రాజ్యాంగ నిర్మాణంలో భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదం ఇచ్చారని ప్రశంసించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరివాడని ఆయన స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని మంత్రి సుభాష్ కోరారు. బాల్యం నుంచే ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొని విద్య అనే ఆయుధంతో కోట్లాది ప్రజల జీవితంలో అంధకారాన్ని తొలగించారన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు, ఓటు హక్కు, కార్మిక చట్టాలు, కార్మికుల హక్కులు ప్రజల కోసం పొందుపరి చారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు, సమానత్వం కోసం, సమ సమాజ స్థాపన కోసం మనమంతా కృషి చేద్దాం..ఆయన అడుగుజాడల్లో నడుద్దాం..నవ సమాజాన్ని నిర్మిద్దాం అంటూ మంత్రి సుభాష్ నినదించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### కాజులూరు ఉన్నత పాఠశాలలో

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి, రామచంద్రపురం.
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాజులూరులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు పంపన కృష్ణమూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థినీ, విద్యార్థులతో దేశంలో విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను తెలియజేసేవిధంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ దేశనాయకుల వేషధారణలు అందరినీ అలరించాయి. రాజ్యాంగం గురించి అవగాహన కల్పించే విధంగా విద్యార్థుల ఉపన్యాసాలు, రాజ్యాంగం గూర్చి విద్యార్థులకు ఏర్పాటు చేసిన క్విజ్ పోటీ ప్రశ్నలు అందరినీ ఈసంఉ ఆలోచింపజేసాయి. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డా. బి. ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటైన ముసాయిదా కమిటీ రచించిన రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన అవకాశాలు అందుతున్నాయని, పేదవాడికి, కుబేరుడికీ ఒకే వరుసలో నిలబడి ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించుకొని తనకు నచ్చిన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే అవకాశాన్ని కల్పిస్తుందని తెలియజేసారు. రాజ్యంగ దినోత్సవ వేడుకలను చాలా చక్కగా నిర్వహించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జి. విజయలక్ష్మి, పి. జయలక్ష్మి, జి. బుజ్జిబాబు, ఎస్. సుబ్రహ్మణ్యం మరియు పి. సాత్వీకం మేడమ్ లను అభినందించారు. విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ అసిస్టెంట్ జె. శామ్యూల్ బెన్ హర్, గణిత ఉపాధ్యాయులు కె.వి.వి. సత్యనారాయణ, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు చింతా నారాయణ మూర్తి, స్టాఫ్ సెక్రటరీ కె. హరినాథ్, కె. సత్య ప్రసాద్, వలీ భాషా, వీరభద్ర రావు, ఎట్క. రామకృష్ణ, రాజ రాజేశ్వరి. నాగేశ్వరి, కనకదుర్గ, శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు మూర్తి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మన రాజ్యాంగం విశిష్టత ప్రతీఒక్కరికీ తెలియాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

### ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవంవేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
భారత రాజ్యాంగం గొప్పదనం, విశిష్టత ప్రతీ ఒక్కరికీ తెలియాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను కలెక్టర్ పి.ప్రశాంతి, డిఆర్వో టి. సీతారామమూర్తి, జిల్లా అధికారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత, డా.బాబా సాహెబ్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, మన రాజ్యాంగాన్ని ఆమోదించి మనకి మనం అర్పించుకున్న దినంగా రాజ్యాంగ దినోత్సవాన్ని పేర్కొన్నారు. అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించి, దాని గొప్పదనం ప్రతీఒక్కరికి తెలియాలన్న ఉద్దేశంతో ప్రతి ఏడాది నవంబరు 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతీఏటా ఘనంగా నిర్వహించుకుంటున్నమన్నారు. రెవిన్యూ అధికారి టి.సీతారామమూర్తి మాట్లాడుతూ ప్రపంచంలోని ఉన్నతమైన వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, మంచిని గ్రహించి మనకు అత్యున్నత రాజ్యాంగాన్ని మన పెద్దలు రూపొందించడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో భారత దేశం ఒక .దేశంగా మనుగడ సాధించి నిలదొక్కుకొనడానికి ఈ రాజ్యాంగం ఎంతగానో దోహద పడిందని ఆయన పేర్కొన్నారు.
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, డ్రాయింగ్, ఉపన్యాసం, క్విజ్, చర్చ కార్యక్రమం, రన్నింగ్, గేయాలపనలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో విజయ తల్లిదండ్రులు నిలిచిన పలువురు విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన సభికులచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి డి.అప్పలకొండ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా విద్యాశాఖ అధికారి కే. నరసింహారావు, అర్బన్ ఆర్ ఐ ఓ దిలీప్ కుమార్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎస్ఎన్ జ్యోతి,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిఓ కార్యాలయంలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### - కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత

ప్రజా భూమి కొవ్వూరు
కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ కార్యక్రమం స్థానిక ఆఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ రాణి సుష్మిత మాట్లాడుతూ, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆలోచనలు మరియు ఆలోచనలను వ్యాప్తి చేయడానికి రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు ఇందులో భాగంగా రాజ్యాంగ స్ఫూర్తిని నింపే ప్రతిజ్ఞను చేయడానికి ఈరోజును ఎంచుకున్నామన్నారు. తొలిదా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం సిబ్బంది ఇతర అధికారులు పాల్గొని చేయడం జరిగింది.

## దేశ్ కా ప్రకృతి పరీక్షణ్ ఆయుష్ యాప్ ఆవిష్కరణ



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ
దేశ్ కా ప్రకృతి పరీక్షణ్ అనే ఆయుష్ మొబైల్ యాప్ ను కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం ప్రారంభించారు. "ధన్వంతరి జయంతి నాడు అనగా అక్టోబరు 24న ప్రధానమంత్రి నరేంద్ర మోడి వారి ఏ ప్రారభించబడినది. ఆ రోజు ఈ యాప్ నిర్దిష్ట సమయములో పూర్తి చేయాలని నిర్ణయించారు. భారతదేశ పౌరులందరకి ఈ యాప్ ఒక నెల రోజులు వరకు అనగా 26 నవంబరు నుండి 25 డిసెంబరు వరుకు అయబాటులో వుంటుంది. ఈ యాప్ ను కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లిబాబు ఆవిష్కరించారు. ఆయన కాకినాడ మొదటి పౌరునిగా ఇందులో నమోదు చేయటం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యుప్ ద్వారా ప్రతి పౌరుని యొక్క శారీరక మానసిక మరియు ఆరోగ్యం యొక్క సమాచారం పొందుపరచి ఉంటుందన్నారు. ఈ అవకాశం ప్రతి పౌరుడు ఆయుష్ డిపార్టమెంట్ ఆయుర్వేద వైద్యులు మరియు వైద్యుల వద్ద నమొదు చేయించుకోవలెనని సూచించారు. ఈ ప్రక్రియు ఒక వ్యక్తికి కనీసం 36 నిముషాలు సమయం పడుతుందన్నారు. ఈ యాప్ నందు ఇటువంటి సముచారము ఉండటం వలన ప్రతి పౌరుని యొక్క ప్రకృతిని అనుసరించి వాళ్ళు పాటించవలసిన దినచర్య మరియు ఋతుచర్య వారి రిజిస్టర్డ్ ఫోన్ నంబర్లకు సముచారము ప్రభుత్వం ద్వారా ఎప్పటిప్పుడు మెసేజీల రూపంలో పంపటం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఈ సదుపాయం వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు డా.నీరజ(విరవాడ) ,డా.రేణుక (జగ్గంపేట),డా.సయ్యద్ అలీ, డా.విజయలక్ష్మి(గొల్లల మామిడాడ), శ్రీనివాస్, ఆయుర్వేద శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అమరుల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాడాలి. - ప్రజా సంఘాల పిలుపు

ప్రజా భూమి, యు.కొత్తపల్లి
భూమి,భుక్తి ,పీడిత ప్రజల విముక్తి కోసం భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల సంస్మరణ సభ ను ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్యఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం, కొత్తపల్లి అయ్యప్ప స్వామి గుడి వెనక ఉన్న ఎస్సీ పేటలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు నివాళులర్పించారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. ఈ సభకు ఏఐఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు అధ్యక్షత వహించగా ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక ,రైతాంగ వ్యతిరేక విధానాల వలన ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారన్నారు. అధిక ధరలు, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, వ్యవసాయ రంగ సంక్షోభం వంటి రుగ్మతలు సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయన్నారు. జిల్లాలో అనేకమంది ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని




డిమాండ్ చేశారు. ప్రజలు అమరుల పోరాట స్ఫూర్తితో ప్రజా, రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించి, ప్రజా పాలన కై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు వల్లే సత్తిబాబు,బళ్ళ సోమరాజు, గ్రామ నాయకులు గెద్దం చిట్టెమ్మ, భూషణం, సత్యం, కుమారి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురము/ప్రకాశం

## డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించిన సబ్ కలెక్టర్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మార్కాపురం సబ్ కలెక్టర్ డాక్టర్ బి. అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మంగళవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి. అర్ అంబేద్కర్ చేసిన మేలులో ఎన్నో ఉన్నాయని వాటిని మరిచిపోలేని అన్నారు..

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంనేడు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కి పూలమాల వేసి ఒత్ పలికెను. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణరావు వైఎస్ మున్సిపల్ చైర్మన్చైర్మన్ శ్రీ చిర్లంచెర్ల కృష్ణ , జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి శ్రీ తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ , టౌన్ టీడీపీ ప్రెసిడెంట్ షైక్ మౌలాలి కౌన్సిలర్ శ్రీ నాలి కొండయ్య కౌన్సిల్లర్స్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిధిలో స్థానిక శాసన సభ్యుడు “కందుల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శాసన సభ్యుడు కందుల నారాయణరెడ్డి పూజా కార్యక్రమం లో పాల్గొన్నాడు. వీరికి ఆలయ కమిటీ స్వాగతాంజలి పలికారు. అనంతరం. దైవదర్శనం, ఆశీర్వాద కార్యక్రమంలో శాశ్వత ఉభయ దాత, మరియు స్నేహ విద్యాసంస్థలు చైర్మన్ గుంటక శివ శంకర్ రెడ్డి తో పాటు పలువురు పట్టణ ప్రముఖులు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం
### ప్రత్తి, మిరప పంట పొలాలను పరిశీలించిన ఏ.ఓ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలంలోని కోలభీమునిపాడు, జమ్మనపల్లి గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. మిరప, ప్రత్తి పొలాలను రైతులతో కలిసి సందర్శించడం జరిగింది. మిరప, ప్రత్తి పంటల యందు రైతులు ఆచరించవలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగింది. తదుపరి కోలాభీమునిపాడు, జమ్మనపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రైతులు రబీ సీజన్లలో సాగు చేస్తున్న పంటలు శనగ, మినుము, మొక్కజొన్న, జొన్న, మిరప వంటి పంటలకు డిసెంబర్ 15, వరి పంటకు డిసెంబర్ 31వ తారీకు వరుకు ఫసల్ బీమా తుది గడువుగా ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కావున ఆయా పంటలు సాగు చేసిన రైతులు సి.యస్.సి సెంటర్ల ద్వారా భీమా చేసుకోవాలని తెలిపారుఈ కార్యక్రమంలో జమ్మనపల్లి వీ.యస్.ఏసంధ్యా కోల భీమునిపాడు, జమ్మనపల్లి గ్రామాలకు సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు
### - రూరల్ ఎస్సై అంకమ్మరావు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలంలోని దరిమడుగు గ్రామం వద్ద సిబ్బందితో కలిసి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన.. ఎస్సై అంకమ్మరావు రోడ్డుపై వచ్చిపోయే వాహనాల డ్రైవర్లకు బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలునిర్వహించిన ఎస్సైమైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, అలా చేస్తే బాధ్యులపై కేసుల నమోదు చేస్తాం. ఎస్సైమద్యం సేవించి వాహనాలు నడిపితేకఠినచర్యలుతీసుకుంటామని. రూరల్ ఎస్సై అంకమ్మరావు అన్నారు..

## ఘనంగా 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురంటౌన్



పట్టణంలో పలు విద్యాసంస్థల్లో, రాజకీయ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు పాల్గొని విద్యార్థులకు రాజ్యాంగం గూరించి వివరించి, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం ప్రేమలత, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మక్తర్, కృష్ణారావు, ప్రభాకర్, వసుధ, ధనలక్ష్మి , ఫమీద, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు. బాలయేసు, సప్తగిరి, ఎన్ఐజిఎస్, ఎఫ్ఎస్పిఆర్ మహిళా డిగ్రీ కళాశాలల్లో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం ఘనంగా నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో బాలయేసు ప్రిన్సిపాల్ డాక్టర్ జియావుల్లా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అశ్వర్థ నారాయణ, హరీష్, సప్తగిరి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్, ఎన్ఎస్ఎస్ పిఓలు టి.నాగేంద్ర, జి. ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు. మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, అధ్యాపకులు రవికుమార్, శ్రీలక్ష్మి, ఎన్ ఎస్ ఎస్ పి ఓ రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు. టిడిపి అద్వర్యంలో అంబేద్క ర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజినప్ప, పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, నెట్టప్ప, అమర్నాధ్ తదితరులు పాల్గొన్నారు. వైసిపి ఆధ్వర్యంలో వైసిపి కార్యలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మా లలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ సరస్వతి, ఎంఈఓ గంగప్ప, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

### నూట ఎనిమిది వసంతాల సుదీర్ఘ ఘన చరిత్ర కలిగిన జిల్లా పరిషత్ హై స్కూల్

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురంజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా రాజ్యాంగం ప్రధాతలైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేశి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఈ ప్రపంచం లో అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా నిలిచిందని ఈ రాజ్యాంగం బి.వి నారాయణ్ చేతుల మీదుగా అక్షర రూపం దాల్చిందనితెలియజేశారు.. అక్షర రూపం లోకి మార్చే



క్రమంలో 432 పానీలువిరిగాయని..అందులో నాలుగలి నాలుగు దిక్కులను మూడుమూడుకాలాల నురెండు సూర్య చంద్రులను సూచికగా అవి ఉన్నంతవరకు భారత రాజ్యాంగం నిలిచి ఉంటుందని పేర్కొన్నారు..ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి కె.శర్వాణీ పాల్గొని రాజ్యాంగ నిపుణులు ప్రపంచ చరిత్రలో అద్భుతమైన రాజ్యాంగాన్ని రూపొందించి..మన దేశానికి ప్రపంచంలో అత్యంత ప్రజాస్వామ్య దేశంగా నిలిచేలా.. మనందరం స్వేచ్ఛగా జీవించేలా చేసారని.. ఫలాలను మనం అనుభవిస్తున్నామని స్ఫూర్తి సందేశం ఇచ్చారు. విద్యార్థుల అందరి చేత రాజ్యాంగ దినోత్సవం అక్షరాలరూపంలో మానవహారం నిర్వహించారు. వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సాంఘిక శాస్త్ర అధ్యాపకులు ఎన్.వెంకటేశ్వర్లు డి.కొండయ్య.. యం. విజయభారతి.. వి.సక్రునాయక్ తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగం అనేక సౌకర్యాలను కల్పించిందని ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ద్వారా కొన్ని హక్కులు వచ్చాయని రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్క భారతీయుని కర్తవ్యం గా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. రాజ్యాంగ శాసనాలకు అందరూ లోబడి నడుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభా క రెడ్డి.బి.రత్నరాజు..జి.యల్ రమేష్. ఇతర ఉపాధ్యాయులు.. సిబ్బంది.. విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణంలోని కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు 75 రాజ్యాంగ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమల విద్యాసంస్థల కరస్పాండెంట్ వైస్ చైర్మన్ పెనుగొండ పవన్ కుమార్ ,కమలా కాన్సెప్ట్ హెడ్మాస్టర్ మద్దికుంట్ల పెద్ద పుల్లయ్య భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని, దేశ ఔన్నత్యానికి కృషి చేయాలని, ప్రాథమిక విధులు, హక్కులు, బాధ్యతలు గుర్తెరిగి బాధ్యతగల పౌరులుగా ఈ సమాజంలో మెలగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా హెడ్మాస్టర్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తతో మెలగాలని పాఠశాల స్థాయి నుంచి దేశభక్తి రాజ్యాంగం పట్ల అవగాహన అలవర్చుకోవాలని సూచించారు అనంతరం విద్యార్థులు 75వ రాజ్యాంగ దినోత్సవంనకు గుర్తుగా 75 అనే సంఖ్య మరియు రాజ్యాంగ పుస్తకం ఆకారంలో నిలుచున్నారు. తర్వాత దాదాపు 500 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు పట్టణంలోని నాలుగు ప్రధాన వీధులు గుండా ర్యాలీనినిర్వహించి ,వందేమాతరం, భారత మాతాకీ జై అంటూ నినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం ఔన్నత్యాన్ని గురించి తెలియజేసి మరియు వివిధ రాష్ట్రాల ఆచార సాంప్రదాయదుస్తులతోఅలరించారు పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఎలక్షన్ నందు విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క పాఠశాల విద్యార్థి నాయకుని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ సబ్సిడీలపై పుకార్లు !
### -ఎన్.పి.సి.ఐ ఖాతాల కోసం ఎగబడుతున్న మహిళలు-కిటకిటలాడుతున్న తపాలా కార్యాలయం

ప్రజాభూమి, హిందూపురంటౌన్



ప్రభుత్వ సబ్సిడీలు పడాలంటే తప్పని సరిగా తపాలా కార్యాలయంలో ఖాతా ఉండాలని హిందూపురంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీంతో పెద్ద ఎత్తున మహిళలు పనులు మానుకొని నూతన ఖాతా తెరవడానికి తపాలా కార్యాలయానికి క్యూ కట్టారు. మరో పక్క కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు అపార్ తీసుకురావడంతో ఆధార్ లో పేర్లు చేర్పులు మార్పులు చేసుకోవడానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు తపాలా కార్యాలయానికి పెద్ద ఎత్తున వస్తున్నారు. దీంతో తపాల కార్యాలయం జనాలతో కిటకిటలాడుతోంది. పోస్టాఫీసులో ఖాతా ఉంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సబ్సిడీ నగదు పడుతుందని పట్టణంతో పాటు రూరల్ మండల వ్యాప్తంగా పలు సామాజిక మాధ్యమాలలో పుకార్లు వ్యాపించడంతో తపాలా కార్యాలయంలో ఖాతా తెరవడానికి మహిళలు క్యూ కడు తున్నారు. ముఖ్యంగా మహిళలు పనులన్నీ మానుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇబ్బందులు పడుతూ పోస్టాఫీసులో పడిగాపులు కాస్తున్నారు. పోస్టాఫీసులో ఖాతా లేకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సబ్సిడీ నగదు పడదని, వెంటనే పోస్టాఫీసులో ఖాతా తెరుచుకోవాలని పుకార్లు షికార్లు కావడంతో మహిళలు పోస్టాఫీసుల వద్ద ఖాతాలు తెరవడానికి పోటీ పడుతున్నారు. ముఖ్యంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకం అమలు చేస్తామని చెప్పారు. సూపర్ సిక్స్ లో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ. 1500 వారి ఖాతాకు వేస్తామని చెప్పడం జరిగింది. ప్రతినెలా ప్రభుత్వం రూ. 1500 వేస్తుందని, దాని కోసం తపాలా కార్యాలయంలో ఎన్.పి.సి.ఐ ఖాతా తప్పని సరి అంటూ కొంత మంది పుకార్లు సృష్టించడంతో ఇలాంటి పరిస్థితులను నెలకొన్నాయి. దీంతో పాటు అన్ని సం క్షేమ పథకాలకు సంబంధించిన సబ్సిడీ నగదు లబ్దిదారుల ఖాతాల్లోకి జమ చేయాలంటే తప్పని సరిగా ఆధార్ లింక్ అయిన బ్యాంకు ఖాతా లేదా తపాలా కార్యాలయంలో ఖాతా ఉంటే చాలని అధికారులు పేర్కొంటున్నారు. అధికారుల మాటలను సైతం వినకుండ పెద్ద ఎత్తున మహిళలు తపాలా కార్యాలయానికి వచ్చి ఖాతాలను తెరుస్తున్నారు. దీంతో గత వారం నుంచి ఇప్పటి వరకు ఒక్క హిందూపురం ప్రధాన తపాలా కార్యాలయంలోనే దాదాపు 8వేలకు పైగా ఖాతాలను మహిళలు తెరిచారు.



**పోస్టాఫీసులో అకౌంటు తప్పనిసరి కాదు –మార్కండేయులు, పోస్ట్ మాస్టర్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి వచ్చే సబ్సిడీ నగదు పడటానికి ఇంతకు ముందు ఏ బ్యాంకు ఖాతా ఉన్నా దానికి ఎన్.పి.సి.ఐ లింకు చేసుకుంటే సరిపోతుంది. పోస్టాఫీసులో ఖాతా ఉంటేనే డబ్బులు పడుతాయనేది వాస్తవం కాదు. ఏ బ్యాంకులో ఖాతా లేని వారు పోస్టాఫీసులో ఐపీపీబీ ఖాతా తెరుచుకుంటే ఆధార్ సీడింగ్, ఎన్పీసీఐ లింకు జరుగుతుంది. ఈ విషయం తెలియని మహిళలు పనులు మానుకుని ఉదయం నుంచి పడిగాపులు కాస్తూ ఖాతాలు తెరుస్తున్నారు.

## జాతీయ గ్రాప్లింగ్ పోటీల రెఫరీగా లో ‘పురం’ యువకుడు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



జాతీయ గ్రాప్లింగ్ పోటీలు ఉత్తరాఖండ్ హరిద్వార్ లో జాతీయ స్థాయి రెజ్లింగ్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీల రెఫరీగా హిందూపురంకు చెందిన ఉసామాఖాన్ ను రెండో సారి ఎంపిక చేశారు. రెఫరీగా మంచి ప్రతిభ కనబర్చడంతో గ్రాప్లింగ్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు దినేష్ కపూర్ చేతుల మీద ప్రశంసా పత్రం, బహుమతిని అందుకున్నారు. దీంతో మంగళవారం ఆంధ్రప్రదేశ్ గ్రాప్లింగ్ అసోషియేషన్ ప్రెసిడెంట్ సురేంద్ర రెడ్డి, కోచ్ శ్రీరంగరాజుపల్లి ఆర్కే రమేష్, పుర ప్రముఖులు లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్, ఖాన్ చైతన్య సంస్థ అధ్యక్షుడు గంగిరెడ్డి, చేనేత నాయకులు ఏసీ నాగరాజు, తదితరులు ఉసామాఖాన్ కు అభినందనలు తెలిపారు.

## 30న పెన్షన్లు పంపిణీ ఎంపీడీవో నరసింహామూర్తి

ప్రజాభూమి, లేపాక్షి

మండల పరిధి లోని పంచాయతీ గ్రామాల్లో ఈనెల 30 వ తేదీన పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో నరసింహామూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సచివాలయ సిబ్బంది, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షన్లను ఏ విధంగా పంపిణీ చేయాలో ప్రయోగాత్మకంగా వివరించారు. పెన్షన్లకు సంబంధించిన మొత్తాన్ని ఆయా క్లస్టర్లకు కేటాయించిన అధికారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులకు తావు లేకుండా పెన్షన్ల పంపిణీ 100% పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ఒకటవ తేదీన ఆదివారం కావడంతో ఈ మేరకు ఒక రోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ పోటీల్లో జిల్లా మొదటి స్థానంలో పులమతి విద్యార్థి.



ప్రజా భూమి ,లేపాక్షి:

జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన వక్తృత్వపు పోటీల్లో పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మేఘన ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా మంగళవారం రాష్ట్రస్థాయి వక్తృత్వపు పోటీలు పోటీలు కడప సి ఎస్ ఐ బాలుర ఉన్నత పాఠశాల లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన మేఘనకు డిఇఓ మీనాక్షి బహుమతులను అందజేశారు. దీనిని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ఉపాధ్యాయులు వక్తృత్వం పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన మేఘనకు అభినందనలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తమ ప్రధాన ధ్యేయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీట్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ అంజలి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని మోడల్ కాలనీ 11, 12వ వార్డుల్లో మరమ్మతులకు గురైన వీధిదీపాలకు రిపేర్ చేయించారు. గత కొంతకాలంగా వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులన కౌన్సిలర్ అంజలి, బిజెపి నాయకులు రమేష్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన వారు సంబంధిత అధికారులతో చర్చించడంతోపాటు ఎమ్మెల్యే కార్యాలయం లో కూడా ఫిర్యాదు చేశారు. దీంతో కొత్త వీధి దీపాలు మంజూరు కావడంతో వాటిని ఏర్పాటు చేయించారు. అధికారుల సహకారంతో వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని రమేష్ రెడ్డి, అంజలి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, గంగాధర్, ఈశ్వర్, ఆది, అయూబ్, నాగరాజు, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనలు అందరికీ అందుబాటులోకి రావాలి

ప్రజాభూమి, రామచంద్రపురం



శాస్త్ర పరిశోధనలు అందరికీ అందుబాటులోకి రావాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయ ఫార్మకాలజీ ప్రొఫెసర్ సంత్రాణి ఠాకూర్ తెలిపారు. రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల మరియు జె.న్.టి. యునివర్సిటి అనంతపురం "సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవల్మెంట్ ప్రోగ్రాంలో రెండవ రోజున వక్తగా హజరయ్యారు. మరో వక్తగా హాజరైన తిరుపతి ఐసర్ ప్రొఫెసర్ అంబరీష్ సక్సేనా మాట్లాడుతూ సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల నుండి వచ్చిన అధ్యాపకులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్న రాజు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి బసిని పాల్గొన్నారు.

# రామచంద్రపురం మండల స్థాయి శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి, రామచంద్రపురం




గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక మండల స్థాయి శిక్షణ కార్యక్రమం రామచంద్రపురం మండలం తాహసిల్దార్ వెంకటరమణ నిర్వహించారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం మండల పరిషత్ కార్యాలయంలో మండల తాహసిల్దార్ వెంకటరమణ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో సొంత పనుల కోసం ప్రభుత్వం ఫ్రీగా ఇసుకను తీసుకోవచ్చానని, ఇసుక కావలసినవారు సచివాలయంలో జివిస్డబ్ల్యూఎస్ పోట్లర్ లో నమోదు చేసుకుని తీసుకోవచ్చు అన్నారు. అయితే ఇసుకను యంత్రాలతో తవ్వకుండా టాక్టర్లకు, ఎద్దుల బండ్లలో మనుషులే నింపుకోవాలన్నారు. డిసెంబర్ 7వ తేదీ ప్రభుత్వం పాఠశాలల్లో పేరెంట్, టీచర్ సమావేశం నిర్వహిస్తున్న మెగా పిటిఎం పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే మూడు రోజులు తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలను అప్రమత్తం చేసి అధికారులందరూ గ్రామాల్లోనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిరమ్మ, మండల ఎంఈఓ లు, విద్యుత్ ఏ.య్, వివిధ శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, పాల్గొన్నారు.

# రాజ్యాంగంతో పౌరులు సమాన హక్కులు

ప్రజాభూమి, రామచంద్రపురం



రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయంలో మండల తాహసిల్దార్ వెంకటరమణ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి, గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కోసం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.అనంతరం తాహసిల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో సొంత పనుల కోసం ప్రభుత్వం ఫ్రీగా ఇసుకను తీసుకోవచ్చానని, ఇసుక కావలసినవారు సచివాలయంలో జివిస్డబ్ల్యూఎస్ పోట్లర్ లో నమోదు చేసుకుని తీసుకోవచ్చు అన్నారు. అయితే ఇసుకను యంత్రాలతో తవ్వకుండా టాక్టర్లకు, ఎద్దుల బండ్లలో మనుషులే నింపుకోవాలన్నారు. డిసెంబర్ 7వ తేదీ ప్రభుత్వం పాఠశాలల్లో పేరెంట్, టీచర్ సమావేశం నిర్వహిస్తున్న మెగా పిటిఎం పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే మూడు రోజులు తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలను అప్రమత్తం చేసి అధికారులందరూ గ్రామాల్లోనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిరమ్మ, మండల ఎంఈఓ లు, విద్యుత్ ఏయి, మండల అధికారులు పాల్గొన్నారు.

# నేడు శ్రీనివాసమంగాపురంలో కార్తీక వనభోజనం ..!

ప్రజా భూమి,చంద్రగిరి:

శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం లో నవంబరు 27న కార్తీక వనభోజన కార్యక్రమం జరుగ నుంది. ఈ కారణంగా నిత్య కల్యాణో త్సవం ఆర్జిత సేవ రద్దయింది. పవిత్రమైన కార్తీక మాసంలో ద్వాదశి నాడు ఇక్కడ వనభోజన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఇందులో భాగంగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి ఉదయం 9 గంటలకు శ్రీవారి మెట్టు వద్దగల పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. అక్కడ ఉదయం 10 నుంచి 11 గంటల వరకు స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. ఆ తరువాత అలంకారం, వనభోజనం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అక్కడి నుండి సాయంత్రం 5 గంటలకు తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

# ఒకరి కింద బానిసలా బ్రతకకండి

*భారత రాజ్యాంగం హక్కుల కోసం పోరాడండి*

*టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షులు మిద్దె. మురళి*

ప్రజాభూమి, పులివెందుల



స్థానిక పులివెందుల పాత బస్టాండ్ దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగామునయ్య,ఈశ్వరయ్య మిద్దె.మురళి మాట్లాడుతూ 2015 నుంచి ఏటేటా ఈ రోజున రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.అసలు నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం ఎందుకు జరుపుకొంటారన్న అనుమానాలు, సందేహాలు చాలామందిలో ఉన్నాయి.ఎందుకో తెలుసుకోవాలంటే ఓసారి చరిత్రలోకి వెళ్లాలి.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది 1947 ఆగస్ట్ 15న మన దేశానికి రాజ్యాం గాన్ని రూపొందించేందుకు పలువురు విద్యావేత్త లు, న్యాయనిపుణులు, వివిధ రంగాల ప్రముఖు లతో రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడమంటే అంత సులువు కాదు.అందుకే రెండేళ్లకు పైనే (2 సం.. ల 11 నెలల 18 రోజులు) సమయం పట్టింది.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపొందింది భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది 1950 జనవరి 26న అని అందరికీ తెలుసు.అందుకే ఆ రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకొంటారు.అయితే ఆ రాజ్యాంగానికి ఆమోదముద్ర పడింది మాత్రం గణతంత్ర దినోత్సవానికి సరిగ్గా రెండు నెలల ముందు అంటే 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, మహాత్మాగాంధీకి నివాళులు అర్పించి ప్రసంగించారు.రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం 'జనగణ మన'ను స్వాతంత్ర్య సమరయోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు.1949 నవంబర్ 26న రాజ్యాం గానికి ఆమోదముద్ర పడినా,రాజ్యాంగ దినోత్సవం నిర్వహించలేదు.ఆ ఆనవాయితీ 2015లో మొదలైంది.ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.రాజ్యాంగం గొప్పదనాన్ని తెలిపే ప్రసంగా లు, ఉపన్యాసాలు, వ్యాసరచన లాంటి కార్యక్ర మాలను ప్రభుత్వాఫీసుల్లో నిర్వహించాలనిసూచిం చింది.అలా 2015 నుంచి ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకొంటున్నాం.

# చంద్రగిరిలో చిరు వ్యాపారస్థులతో ఆత్మీయసమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తినాని..!

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరి లోని ఎంసిఆర్ కళ్యాణమండపం నందు చంద్రగిరి చిరు వ్యాపారస్థులసమావేశంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులుపులివర్తి నాని.ఈ సమా వేశానికి చిరువ్యాపారస్తులు ,స్థానిక ప్రజలు, కూటమి నాయకులు , కార్యకర్తలు , పులివర్తినానికి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.సమావేశానికి ముందు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడువారికి 2 నిమిషాల మౌనం పాటిస్తూనివాళులు అర్పించారు .అనంతరం సమావేశానికి విచ్చేసినప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే పులివర్తి నానిప్రత్యేకధన్యవాదాల ంతెలిపారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూచంద్రగిరి మండలంలో గోవింద ధామం, రోడ్ వైడెనింగ్, మినీ బస్సు డిపో, యువతకు సాఫ్ట్ వేర్, బ్రహ్మంగారి గుడివద్ద కోనేరు పలు అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారంచుట్టినట్లుతెలిపారు అదేవిధంగా చంద్రగిరి నియోజకవర్గంలోపార్టీలకు అతీతంగా అభివృద్ధికి ముందుకు వెళ్లామని తెలిపారు. చంద్రగిరిలో రోడ్డు వైడెనింగ్ ఇరు వైపుల సమానంగా ఉండేటట్టు చూసుకుంటామనిప్రజలకు హామీ ఇచ్చారు.కొన్ని సంవత్స రాలుగా చంద్రగిరి అభివృద్ధి నోచుకోలేదని గతపాలకుల అభివృద్ధి చేస్తానని ప్రలోభాలుపలికారని , కానిఅభివృద్ధి చేసిందిశూన్యంఅని అన్నారు. చంద్రగిరిలో శ్రీకృష్ణదేవ రాయల కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాంఅని,చిన్న, మధ్యతరగతి వ్యాపారస్తులకు నష్టం కలగకుండా న్యాయం చేస్తామని,రోడ్డు వెడల్పు విషయంలోముందుగా రెవెన్యూ, R&B శాఖ, పంచాయతీ అధికారులు కలసి ప్రతి పాదనలు ఏర్పాటు చేస్తారని,చంద్రగిరి పట్టణంలో మినీ ఆడిటోరియం ఏర్పాటుకు స్థలసేకరణ, చంద్రగిరిలో శ్రీ క్రిష్ణ దేవరాయలువిగ్రహం ఏర్పాటు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం అభివృద్ధి విషయంలో వ్యాపారుల నుంచి సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే వ్యక్తిగతంగా నాతో మాట్లాడాలని అనుకుంటే ఇంటికి వచ్చి మాట్లాడవచ్చు అని వ్యాపారస్తులు తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రభుత్వ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.

# రాజకీయాలతో పనిలేదు.. అభివృద్ధికి పాటుపడాలి

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు నివాళి

## రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్నాథ్ రెడ్డి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఎన్నికల అయిపోయాయి ఇక రాజకీయాలతో పనిలేదు..ఇక గ్రామాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి పాటుపడాలని సిద్ధవటం మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచ్ లకు రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్నాథ్ రెడ్డి పిలుపు నిచ్చారు. మండలకేంద్రమైన సిద్ధవటం ఎంపిడిఓ కార్యాలయ సభా భవనంలో ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కారం అవ్వాలంటే ప్రజా ప్రతినిధులతో పాటుగా మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలన్నారు. గ్రామ స్థాయిలో నెలకొన్న సమస్యలపై చర్చ జరిగి అవి పరిష్కారమవ్వాలంటే మండల సమావేశం చాలా కీలకమన్నారు. ప్రధానంగా వైద్య అధికారులు సభకు గైర్హాజరవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు సామాన్య పేద రోగులు మాత్రమే వెళ్తారని అక్కడ డెలివరీ లు చెయ్యకుండా కొందరు వైద్యులు ప్రైవేట ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వేల రూపాయలు వారికి ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. ప్రతి డెలివరీ ప్రభుత్వ వైద్యశాలలోనే జరగాలని జెడ్పీ సమావేశంలో చెప్పడం జరిగిందన్నారు. సమస్యలు పరిష్కారం అయితేనే సమావేశానికి సార్థకత వస్తుందన్నారు. వైద్యశాఖకు సంబంధించిన వైద్యులే సభకు గైర్హాజరయితే ఎలా అని గైర్హాజరయిన శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయాలని ఎంపిడిఓ కు సూచించారు. రాజ్యాంగం నిర్మించి 75 సంవత్సరాలు అయ్యిందని ఈ సందర్భంగా సభ తరుపున రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే ఎందరో ఎస్సీ లు, ఎస్టీ లు పదవులు పొందారన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గొప్ప మహనీయుడని ఆయన కొనియాడారు. అలాగే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఒక్కో గ్రామ పంచాయతీకి నిధులు కేటాయించి సీసీ రోడ్లు నిర్మిస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఇతర మండలాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తున్నారని అయితే సిద్ధవటం మండలంలో సీసీ రోడ్లు నిర్మించడం లేదని మాధవరం -1 సర్పంచ్ అవ్వారు జానకిరామయ్య ప్రశ్నించారు. దీనిపై ఎంపిడిఓ ఫణి రాజకుమారి స్పందిస్తూ ఇంజనీరింగ్ అసిస్టెంట్ చేత ఎస్టిమేషన్ వేయించుకుని ఇస్తే జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఉపాసి శ్రీకాంత్ రెడ్డి, ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మేరువ మల్లేశ్వరి, ఇంచార్జి తహసీల్దార్ మాధవి లత, ట్రాన్స్కో ఏఈ, పీఆర్ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఎంఈఓ విజయం రాజు, ఏపీఓ, ఏపీఎం, ఎంపిటీసీ లు చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, దేరంగుల శివయ్య, నాగిని, సర్పంచులు అవ్వారు జానకి రామయ్య, ఈశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

## - ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె



స్వాతంత్ర్య అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలోని ముసాయిదా కమిటీ ప్రపంచంలోని వివిధ రాజ్యాంగాలను సమీక్షించి 1950లో తయారు చేసిన రాజ్యాంగం, ప్రపంచ రాజ్యాంగం లోని విశిష్టమైనదని స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు పేర్కొన్నారు. వేంపల్లి అంబేద్కర్ సంక్షేమ సంఘం ప్రతినిధి రామాంజనేయులు మరియు డిగ్రీ కళాశాల వారు సంయుక్తంగా రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ స్టాలిన్ మరియు రామాంజనేయులు విచ్చేశారు. మొదటగా రామాంజనేయులు మాట్లాడుతూ వివిధ వర్గాలకు తగిన రక్షణ కల్పించి భారత రాజ్యాంగ నిర్మాతగా మారారని కొనియాడారు. అనంతర ఎంఈఓ స్టాలిన్ మాట్లాడుతూ అంబేద్కర్ మరియు ఇతర రాజ్యాంగ కమిటీ సభ్యుల పుణ్యమాని నేడు భారతదేశంలో అన్ని వర్గాలు సమాన ప్రాతినిధ్యం పొందుతున్నాయని ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు బాలకొండ గంగాధర్, వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర తదితరులు ప్రసంగించారు. తదనంతరం వివిధ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ నాగలక్ష్మి దేవి, మాధవరావు, డాక్టర్ సతీష్ , రాజారెడ్డి, జనార్దన్ విద్యార్థులు పాల్గొన్నారు

# ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



ఆమ్ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా, సహాయ కన్వీనర్ దాదాపీర్ కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. రహంతుల్లా మాట్లాడుతూ దేశ విధి విధా నాలు, ప్రజల హక్కుల కోసం రూపొందించిన రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఇదే రోజున 2012 ఏడాది, రాజధాని ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ఆద్మీపార్టీ నీ ఆవిర్భావించారన్నారు. దేశ ప్రజల కోసం రాజ్యాంగం రచించబడిందో అదేతరహా పాలన అందించేందుకు ఆప్ కృషి చేస్తుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సమానత్వంతో కూడిన ప్రజాపాలనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి సభ్యుడు యోగేంద్ర, ఆప్ నేతలు గౌస్, గని, ప్రసాద్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర నివేదికతో సర్వసభ్య సమావేశం కి రావాలి

## ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట్ నారాయణ

ప్రజాభూమి ,వేముల



మండలంలో నేడు జరిగే మండల సర్వసభ్య సమావేశం కు మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రతిఒక్కరూ తప్పకుండా సమగ్ర నివేదికతో సమావేశం కి రావాలి అని , మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి అన్నారు. మంగళవారం ఉదయం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 27వ తారీకు అనగా నేడు బుధవారం ఉదయం 10:30 నిమిషములకు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనం నందు జరుగును అని కావున, సాధారణ సర్వసభ్య సమావేశం కు సభ్యులందరూ హాజరుకావాలని మండలం లోని అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికతో సమావేశం కు రావాలి అని పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం కి జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు మరియు ఎంపీటీసీలు కో ఆప్షన్ సభ్యులు వీలు కలుగజేసుకుని తప్పక హాజరు కావాలన్నారు.ఆయా శాఖల అధికారులు తప్పకుండా సమగ్ర నివేదిక తో సమావేశం కి ,సమయ పాలన పాటించి రావాలన్నారు.మధ్యాహ్నం భోజనం అనంతరం సమావేశం ముగుస్తుంది అని అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

## ప్రజాదర్బార్ లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావధానంగా విని వారి సమస్యల ను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చర వాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నదన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు పెన్షన్ పెంచడం, ఉచిత గ్యాస్ అందించడం, రైతులకు 90% తో డ్రిప్పు పరికరాలు ఇవ్వ డం కూడా జరుగుతుందన్నారు. తొందర్లో ఉచిత బస్సు ప్రయాణం ,నిరు ద్యోగ భృతి,ఇచ్చిన హామీలన్నింటి నీ నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం లో పెండింగ్లో ఉన్న పనులను కూడా ప్రారంభించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పులివెందుల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ధ్రువకుమార్రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమాసాయిదా రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభలో సుదీర్ఘ చర్చ జరిపిన తర్వాత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26న ఆమోదించింది ఆ రోజున పురస్కరించుకొని మనం 2015 నుండి నవంబరు 26 నవ భారత రాజ్యాంగం అవతరణ దినోత్సవం గా జరుపుకుంటున్నాం అని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రవేశపెట్టిన భారతదేశాని సర్వసత్తాగా స్వామివాదగా లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అభివర్ణించింది అన్నారు. ప్రాథమిక హక్కులను మన రాజ్యాంగ నిర్మాతలు మనకు అందించారు అన్నారు.అటువంటి మహోన్నత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, జి చంద్రారెడ్డి, రాజారెడ్డి ,వినయ్, శివ, తదితర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కిషోర్ వికాసం పై శిక్షణ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కిషోర్ వికాసం నాలుగో దశ శిక్షణ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి రమణారెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ శక్తి భవన్లో మంగళ వారం నిర్వహించడమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రమణారెడ్డి, ఎస్సై కొండారెడ్డి, ఎంఈఓ కాశయ్య, సిడిపిఓ లక్ష్మీదేవి, ఏపిఎం పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోస్కో చట్టం, గుడ్ టచ్... బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించడంతో పాటు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలను వివరించారు. పంచాయతీ కార్యదర్శి ఓబులేసు, ఉపాధ్యాయులు చెన్నారెడ్డి, మస్తాన్ పలు అంశాలను వివరించారు. బాల్య వివాహాలను నిష్పత్తి తదితరుల అంశాలను వివరించారు. రాష్ట్రీయ కిషోర్ స్వస్తి కార్యక్రమంపై శిక్షణను నిర్వహించారు. కార్యక్ర మంలో ఎంఈఓ -2 బాల వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజీవ్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ సరస్వతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మాధవి, రత్న, కుమారి, సంక్షేమ సహాయ కార్యదర్శులు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు శిక్షణలో పాల్గొన్నారు.

# కూలెందుకు సిద్ధంగా ఉన్న బ్రిడ్జి: పట్టించుకోని అధికారులు: సిపిఐ

## బ్రిడ్జి మరమ్మత్తులు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం

ప్రజాభూమి పోరుమామిళ్ల :

రోడ్ల భవనాల శాఖాధికారుల నిర్ల క్ష్యం కారణంగా కూలేందుకు బ్రిడ్జి సిద్ధంగా ఉందని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ మండిపడ్డారు. మంగళవారం పోరుమామిళ్ల-మైదుకూరు ప్రధాన రహదారిలోని వంకమర్రి దగ్గర లోని బ్రిడ్జిని, కేశపురం నుండి బూరుగ మానుపల్లి వరకు రోడ్లను సిపిఐ ఏరియా సహాయకార్య దర్శి పిడుగు మస్తాన్, వారి బృందం కేశవ, పీరయ్య, చెన్నయ్య, రఫీ తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ వంకమర్రి బ్రిడ్జి, మరియు రోడ్ల పై ఏర్పడిన మోకాటి లోతు లో గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయన్నారు. ఈగుంతలను పూడ్చడంలో రోడ్ల భవనాలు శాఖ అధికారులుమాత్రం పోయేది మా ప్రాణాలు కాదులేఅన్న ట్లు నిర్లక్ష్యం వహించడం వలననేడు ప్రమాదాలకుగురవుతున్నారు. వాహనదారులకు



ఈరోడ్లునరకంచూపి స్తున్నాయన్నారు. వంకమర్రి బ్రిడ్జి కూలిపోవుటకు సిద్ధంగా ఉన్నదని, బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న రక్షణ గోడ పడిపోతుందన్నారు. బ్రిడ్జి నడిరోడ్డు పైన కడ్డీలు లేచి బయటకు కత్తులు మాదిరిగా కనిపిస్తున్నారు. బ్రిడ్జిపూర్తి గా డ్యామేజ్ కావడం,దీనిపైన బరు వైనవాహనాలువెళ్తుండటంతో ఎప్పుడు కూలుతుందో అన్న భయంకర మైన శబ్దం వస్తుందన్నారు. వంక మర్రి బ్రిడ్జి పై భాగం అంతా నెర్రెలు బారిన కాంక్రీట్, జాయింట్లవద్దకాలు వలు మాదిరిగా గుంతలు ఏర్పడ్డా యన్నారు. ప్రతిరోజు ఈబ్రిడ్జి పైవేల వాహ నాలు ప్రయాణం సాగిస్తుంటా యన్నారు. అలాంటి ప్రమాద కరమైన ఈ బ్రిడ్జికి మరమ్మతులు చేయ డంలో ఆర్ అండ్ బి



అధికారులు నిర్లక్ష్యం మారి దారుణంగా మారిం దన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు సుఖవంతమైన ప్రయాణం చేసేలా రోడ్లకు మరమ్మ తులు చేసి,నూతన బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చ రించారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు అద్వాన్నంగా ఉన్నరోడ్ల మరమ్మ తుల కోసం సుమారు 6వేల కోట్లు రూపాయల ను విడుదల చేసినప్ప టికీ రోడ్ల భవనాలు శాఖ అధికారు లు మాత్రం నిర్లక్ష్యంమత్తులోచోద్యం చూస్తూ ప్రజల ప్రాణాలతో చెలగా టం ఆడుతున్నారన్నారు. ఇప్పటికైనా రోడ్లకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుక

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో, జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి ఆదేశాల మేరకు, పోరుమామిళ్ల పట్టణంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుక నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ, పిసిసి సభ్యులు అన్వర్ మాట్లాడుతూ! ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారతదేశానికి సొంతం అని, ప్రపంచ దేశాలు అన్నింటిలో కెల్లా, సమానత్వం, సౌభ్రాతృత్వం, దాదాపు 440 ఆర్టికల్స్, 12 షెడ్యూలు కలిగినటు వంటి, అతిపెద్ద రాజ్యాంగం “భారత రాజ్యాంగం” అని ఆయన కొనియాడారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగ అంశాల్ని క్రోడీకరించి, ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించినటువంటి అంబేద్కర్ ని స్మరించుకుంటూ! ఆయన చిత్రపటానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులర్పించి, రాజ్యాంగ దినోత్సవ వేడుక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు భాష, హైదర్ అలీ, సుబ్బరాయుడు, సలీం, ముజాహిద్ **తదితరులు పాల్గొన్నారు.**

# ఘనంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

## - టిడిపి యువ నాయకులు సింగారెడ్డి. శివకృష్ణా రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి పట్టణంలో లో ఘనంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోని గాండ్లవీధి, గరుగువీధి, చింతలమడుగుపల్లె తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సభ్యత్వం నమోదు చేసినట్టు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాదాపు 400 కు పైగా సభ్యత్వాలు నమోదు చేశామని అన్నారు. రోజు రోజుకు సభ్యత్వం నమోదు జోరుగా సాగుతుండటంతో కడపజిల్లా లోనే పులివెందుల నియోజకవర్గం ముందు వరుసలో ఉందన్నారు. సభ్యత్వం చేసుకున్న మనిషికి ఏమైనా ప్రమాద వశాత్తు మరణం సంభవిస్తే వారి కుటుంబానికి రూ.5 లక్షల రూపాయలు ప్రభుత్వం భీమా ఇస్తుందని అన్నారు. అంతేకాకుండా వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. టిడిపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించామని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా టిడిపి సభ్యత్వం స్వీకరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కిషోర్, ఆదిత్య రెడ్డి, చిన్న ఓబుళరెడ్డి, రామాంజనేయులు, శేఖర్, హరికుమార్ రెడ్డి, సుదర్శన్, వార్డు సభ్యులు వెంకటేష్, రాహుల్ తదితరులు కలిసి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.

# ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలు కట్టుబడి ఉండాలి

## అసిస్టెంట్ కమాండెడ్ వెంకట్ రెడ్డి



ప్రజా భూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం మండల పరిధిలోని భాకరాపేట సమీపాన ఉన్న 11 బెటాలియన్ లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా మంగళవారం అసిస్టెంట్ కమాండెడ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల వినయ,విధేయత ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ప్రతిజ్ఞ చేయించారు అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐలు ఏ ఆర్ ఎస్ ఐ లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కలసపాడు గుడి తిరుణాల ఏర్పాట్లను పరిశీలించిన కలసపాడు ఎస్.ఐ :

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కలసపాడు లోని సగిలేరు ఒడ్డున ఉన్న పరిశుద్ధ. పేతురు పరిశుద్ధ.పౌలు చర్చి 137 వ వార్షికోత్సవం (తిరునాళ్ళు) డిసెంబర్ 2, 3వ తేదీలలో జరగనున్నది. దీనికి సంబంధించి తిరుణాలకు పెద్ద సంఖ్యలో భక్తులు రానున్నారు. ఈ నేపద్యంలో సోమవారం సాయంత్రం ఎస్.ఐ.చిరంజీవి సిబ్బంది తో వచ్చి తిరుణాలకు సంబంధించి పోలీస్ బందోబస్తు, వాహనాల పార్కింగ్, తాగునీటి సౌకర్యం,బారికేడ్లు, తెలుగు గంగ కాలువ దగ్గర బారికేడ్లు, జైంట్ వీల్, అంగళ్లు, ఈవ్ టీజింగ్ మరియు ఇతర సమస్యలపై ప్రెస్బిటర్ రెవరెండ్ ఆశిష్ గాబ్రియెల్ బాబు, కమిటీ బృందంను మరియు సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బేబీ సరోజ,రవి క్రీస్తుదారి,రత్న సుభాషిణి,సాల్మన్, కన్వీనర్స్ డేవిడ్,కమలాకర్, ప్రసన్న,రాజు, కె.జె.ప్రవీణ్ (చిన్ను),ప్రవీణ్ ,వినిల్, రిచర్డ్స్ , అభిషేక్,రాహుల్,రామ్మోహన్ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి పోరుమామిళ్ల:

భారతదేశమంతట కూడా మన రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవడం చాలా గర్వకారణము మరి బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత ఆయన రాసినటువంటి రాజ్యాంగంలోని అన్ని ఆర్టికల్స్ లో చూపబడినటువంటి విషయాలు కూడా ప్రపంచ దేశాలు మన భారతదేశాన్ని కొనియాడుతున్నాయి . మన మిలిటరీ బలగాలు చాలా బలంగా ఉన్నాయి మరి ముఖ్యంగా మనమందరం కూడా ప్రభుత్వం గానీ మరి రాజకీయ నాయకులు కానీ అధికారులు కానీ భారత రాజ్యాంగంలోనే ఉన్నటువంటి ప్రతి ఆర్టికల్ లోని విషయాల్లో ఎస్సీ ఎస్టీలు గాని దళితులు గాని ఇతర వర్గాలు గానీ అందరు కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగ స్ఫూర్తిని మనసులో పెట్టుకొని దళితులను బలహీనవర్గాలను మరియు దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారిని ఆదుకోవాలని అందరిని కూడా ఒక మంచి స్థితిలో తీసుకురావాలి అభివృద్ధి పదములో దళితులు గాని నిమ్న జాతి వర్గాలు ఎస్టీ వర్గాలు మరి బలహీన వర్గాలు ఇప్పటికి కూడా ఇంకా 20% కూడా మంచి స్థితికి రాలేదు మరి మన భారత రాజ్యాంగాన్ని గర్వకారణంగా మనం అంబేద్కర్ రాసినట్లు మనం చెప్పుకోవడమే కాదు వాటిని అమలు పరచాలి మరి దళితులంతా కూడా దీనికి కృషి చేయాలి తమ హక్కులు వినియోగించుకోవాలి అందరూ కూడా అంబేద్కర్ స్ఫూర్తిని అలవర్చుకొని పోరాడి గెలవాలి మరి ఈ రాజ్యాంగ దినోత్సవం రోజు ఇవన్నీ అందరూ కూడా గుర్తించుకొని ముందుకు నడవాలని ఆల్ ఇండియాహ్యూమన్ రైట్స్ చీప్ గంగన్న, ఫణిరావు, శ్రీనివాసులురెడ్డి, రాఘవరెడ్డి, డాక్టర్ కశ్యపరెడ్డి, శెట్టెం ప్రతాప్ మల్లికార్జున్ రెడ్డి వచ్చినటువంటి సభ్యులు అంబేద్కర్ కు సభ్యులందరూ కూడా నివాళులు అర్పించడం అయినది. అన్యాయం జరిగిన విషయాల్లో కూడా మేము అండగా ఉంటామని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# భారతీయులకు రాజ్యాంగం పవిత్ర గ్రంథం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



ప్రజా భూమి, కడప సిటీ :

మంగళవారం కడప ప్రెస్ క్లబ్ లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ సంగటి మనోహర్ అ ధ్యక్షతన భారత రాజ్యాంగ ది నోత్సవం సందర్భంగా ఏర్పా టు చేసిన విలేకర్ల సమావేశం లో ఎన్ తులసి రెడ్డి మాట్లాడు తూ భా రత రాజ్యాంగం భార తీయులందరికీ పవిత్ర గ్రంథమ ని ఆయనఅన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, లౌకిక,సామ్యవాదం, గణతంత్ర రాజ్యాంగం నాలుగు స్తంభాల మీద. స్వేచ్ఛ,సమానత్వం, సౌ భ్రాతృత్వం, న్యాయం నాలుగు దూలాల మీద భారత రాజ్యాం గ సౌధంనిర్మించబడిందన్నారు. దీన్ని పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్య క్రమంలో అమీర్ బాబు, రాజ రత్నం, నారాయణరెడ్డి, ప్రసాద్ బాబు, విజయ భాస్కర్, శ్యామలమ్మ,మామిళ్లబాబు, ప్రతా ప్ రెడ్డి, మల్లికార్జున, రమణ, ప్రసాద్, అమీన్ పీర్, చంద్రమౌ ళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

## - టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వేంపల్లె మండల టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేత జగన్నాథ్ రెడ్డిలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదన్నారు. భారత దేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్ప తనమే అన్నారు. రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆ మహానీయుడికీ ఘన నివాళి అర్పించారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు, పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వలి, వేమకుమార్, అల్లాబకష్, ఈశ్వరయ్య, యుగంధర్, భాస్కర్ రెడ్డి, జబిబుల్లా, గణేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశానికి రాజ్యాంగమనేది ఒక దిక్సూచి

## కూటమి ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తూ రెడ్ బుక్ పేరుతో కక్ష సాధింపు

## రాబోయే కాలంలో ప్రతి వైకాపా నాయకుని చేతిలో రెడ్ బుక్

ప్రజాభూమి పులివెందుల టౌన్



భారతదేశానికి రాజ్యాంగం అనేది ఒక దిక్సూచి లాంటిదని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ లు అన్నారు. మంగళవారం వైకాపా పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక పాత ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో 75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ఆల్ గంగాధర్ రెడ్డి లు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కుల, మత, లింగ, ప్రాంత, భాష వివక్ష లేకుండా దేశ పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు 1949 నవంబర్ 26న భారత దేశ ప్రజలు శాంతియుతంగా, చట్టాలను గౌరవించాలని ఆనాడు బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించాడన్నారు ఇందుకు విరుద్ధంగా కూటమి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి రెడ్బుక్ పేరుతో కక్ష సాధింపు పాల్పడం దురదృష్టకరమన్నారు.రాజ్యాంగం ప్రకారం అధికారం నడపాలని కక్ష రాజకీయాలు చేయడం చేతగానితనమన్నారు. కూటమి ప్రభుత్వంలో నారా లోకేష్ చేతిలో రెడ్బుక్ ఉందని, రాబోయే కాలంలో ప్రతి వైకాపా కార్యకర్త చేతిలో ఒక రెడ్ బుక్ ఉంటుందని హెచ్చరించారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం భారత రాజ్యాంగం ప్రకారం చట్టాలకు విలువ ఇవ్వాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు కోడి రమణ,కిషోర్, ఖాదర్,కోఆప్షన్ నెంబర్ చంద్రమౌళి, అంకల్ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీల ప్రసాద్, వైకాపా నాయకులు కోళ్ల భాస్కర్ ,రసూల్,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, భద్రం పల్లె మధుసూదన్ రెడ్డి కొమ్మెర హరినాథ్,సంపత్, కనక,చలపతి, రవి తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు

# కలెక్టర్ ను కలసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం కలెక్టర్ కార్యా లయ చాంబర్ లో కలెక్టర్ ను కలిసి దుశ్శాలవాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. అనంత రం పులివెందుల నియోజకవర్గ సమస్యలు, అభి వృద్ధి, నిధుల విడుదలపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కలెక్టర్ తో చర్చించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందన్నారు. పులివెందు ల నియోజకవర్గంలోని సమస్యలకు త్వరితగతిన పరిష్కరింప చేస్తానన్నారు అన్నారు. ఆయనతో పాటు బొజ్జ మైసూరా రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఘనంగా టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి పట్టణంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు టిడిపి యువ నాయకులు ఎస్.యాసిన్ పేర్కొన్నారు. పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు వేంపల్లి లోని ఇమామ్ నగర్, మదీనాపురం తదితర ప్రాంతాలల్లో ఘనంగా టిడిపి సభ్యత్వ నమోదులు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యాసిన్ మాట్లాడుతూ టిడిపి సభ్యత్వానికి అపూర్వ స్పందన వస్తున్నట్లు చెప్పారు. టిడిపి సభ్యత్వం ఉన్న వారికి టిడిపి పార్టీ రూ. 5 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. ఆ కుటుంబానికి విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తుందని తెలిపారు. టిడిపి సభ్యత్వం తీసుకోవడం వలన ప్రతి కార్యకర్తకు ఆర్థిక భరోసా కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, రాహుల్, శివ పాల్గొన్నారు.

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

## గ్రంథాలయంలో రాజ్యాంగ రూపకర్తకు ఘనంగా నివాళి

ప్రజాభూమి, రాప్తాడు ,కనగానపల్లె



75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కనగానపల్లె గ్రంథాలయ శాఖలో గ్రంథాలయ అధికారి గోవిందా ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ముందుగా రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం భారత రాజ్యాంగం పట్ల దేశ ప్రజలందరికీ సమాన న్యాయం జరుగుతోందని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన తహసిల్దార్ శేషారెడ్డి

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తాసిల్దార్ శేషారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని నింపుకోవాలని మంచి నడవడం అలవర్చుకోవాలని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని నింపుకోవాలన్నారు భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైందని భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విషయాలను తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు.

## త్వరలో 10వేల ఇళ్ల నిర్మాణల్ని పూర్తి చేస్తున్నాం

**- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**2వ డివిజన్ వినాయక నగర్, భాగ్యనగర్ లలో మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో వెల్లడి**

**రేషన్ బియ్యం అక్రమ రవాణా కాకుండా అడ్డుకుంటామన్న ఎంఎల్ఏ**

ప్రజాభూమి, అనంతపురము అర్బన్



నియోజకవర్గంలో త్వరలో 10వేల ఇళ్ల నిర్మాణల్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మీ ఇంటికి–మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన రెండవ డివిజన్ వినాయకనగర్, భాగ్యనగర్ లలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సచివాల సిబ్బందిలతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పర్యటించారు. ఉదయం 7 గంటల నుంచి కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఇళ్లు, డ్రైనేజీ, రేషన్ బియ్యం సమస్యలను డివిజన్ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గతంలో టిడ్కో ఇళ్ల కోసం డబ్బులు చెల్లించినా ఆరేళ్లుగా అతీగతీ లేదని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, గత ఐదేళ్లలో ఒక్క ఇళ్లు కూడా నిర్మించకుండా లబ్ధిదారులకు మాయమాటలు చెబుతూ కాలం గడిపారని విమర్శలు చేశారు. ఐదేళ్ల క్రితం తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మాణాలు ఎక్కడ ఉన్నాయో ఇప్పుడు కూడా అక్కడే ఉన్నాయని... కేవలం రంగులు మాత్రమే మార్చారన్నారు. త్వరలోనే పదివేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు వివరించారు. మరోవైపు రేషన్ బియ్యం సక్రమంగా అందించకుండా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని, ఈ అక్రమ రవాణాను కచ్చితంగా అడ్డుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. నగరంలో ఐదేళ్ల కాలంలో ఒక్క కాల్వ కూడా తవ్వ లేదని, ఉన్న డ్రైనేజీల్లో పూడిక కూడా తీయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో త్వరలోనే అనంత నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొచ్చి, డంపింగ్ యార్డ్ సమస్యకు కూడా పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుర్రం నాగభూషణ, పావురాల శేఖర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణ కుమార్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మున్వర్, తెలుగుదేశం పార్టీ నాయకులు టైలర్ సీనా, సిరిశాల రాంబాబు, ఈడిగా నాగభూషణం, సుంకన్న, పవన్ కుమార్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని నింపుకోవాలి-మంచి నడవడిక అలవర్చుకోవాలి

### అదనపు జిల్లా జడ్జి కం పల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురంటౌన్



భారతీయులందరూ రాజ్యాంగ స్ఫూర్తిని నింపుకోవాల్సిన అవసరం ఉందని స్థానిక అదనపు జిల్లా జడ్జి కంపల్లి సూచించారు. భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైందన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని బాలాజీ కళాశాలలో ప్రిన్సిపాల్ వీరభద్రప్ప అధ్యక్షతన న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా తొలుత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన సమావేశంలో అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విషయాలను తెలుసుకోవలసిన అవసరం ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. వివిధ మతాలకు సంబంధించి వేరువేరుగా మత గ్రంథాలు ఉన్నాయని, అయితే భారతీయులందరికీ పవిత్రమైన గ్రంథం భారత రాజ్యాంగం ఒక్కటేనని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో ప్రతి పనికి సంబంధించి వివరాలను పొందుపరచడం జరిగిందన్నారు. రాజ్యాంగంలో ఉన్న అంశాలను అవగతం చేసుకొని అందుకు అనుగుణంగా సమాజంలో ప్రశాంత జీవనం సాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగ అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి చేరుకోవడంతోపాటు సమాజాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని సూచించారు.

ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు సుదర్శన్, నవేరా మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినప్పటికీ భారత రాజ్యాంగం లో ఉన్న అంశాలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. భారతదేశం పౌరులుగా హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించాలన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఇతరుల కు ఇబ్బందులు లేకుండా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బ్రహ్మానందరెడ్డి, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, అధ్యాపకులు ప్రియాంక, శ్వేత, రమణ, రాజు, లోక్ అదాలత్ సిబ్బంది శారద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### -భారత రాజ్యాంగ సేవలు ఎనలేనివి-ఏపిడి అనురాధ

ప్రజాభూమి, రాప్తాడు



భారత రాజ్యాంగ సేవలు ఎనలేనివి అని ఏపిడి అనురాధ అన్నారు . మంగళవారం మండల కేంద్రంలోని రాప్తాడుచెరువు కట్ట దగ్గర ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీడి అనురాధ తెదేపా మండల కన్వీనర్ పంపు కొండప్ప హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం అనేది దేశ ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం వంటి మౌలిక విలువలను పరిరక్షించే పటిష్ఠమైన కవచం లాంటిదన్నారు. దేశ ప్రజల సర్వతోముఖాభివృద్ధిని కాంక్షించే సమున్నత ఆశయంతో 395 ఆర్టికల్స్, 8 షెడ్యూళ్ళు (ప్రస్తుతం 12 షెడ్యూళ్ళు), 22 భాగాలతో ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా అవతరించింది మన భారత రాజ్యాంగం అన్నారు.భారతదేశం సమగ్రతను, స్వేచ్ఛను, సమానత్వాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ఎంతో సాహసోపేతమైన రాజ్యాంగ రచనకు నాయకత్వం వహించిన మహనీయులు రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గకృషి చరిత్రలో లిఖించదగ్గ విషయం అన్నారు.. భారత రాజ్యాంగ రచనను 1949 నవంబర్ 26న భారత రాజ్యానికి సమర్పించిన రోజున దేశ ప్రజలందరు రాజ్యాంగానికి విధేయత ప్రకటించినరోజు అని కొనియాడారు.రాజ్యాంగం ప్రజలకు మౌలిక హక్కులు, ఆర్థిక సమానత్వం, సామాజిక న్యాయం కల్పిస్తుంది. ప్రజల ఆకాంక్షలను నేరవేర్చుతూ, ఆశయాలను సాధించే ఒక మార్గదర్శిగా చిరకాలం నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది , తెదేపా నాయకులు జూటూరు రామకృష్ణ , దండు నరేంద్ర ,శివ ,నాగభూషణ, ఆంజనేయులు గంగలకుంట కిష్ట, గాలి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పత్రిక ప్రకటన, సామ్యవాద, లౌకిక పదాలపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

### - సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

ప్రజాభూమి, అనంతపురము



పత్రికా భావ ప్రకటన, సామ్యవాద, లౌకిక పదాలు తొలగించాలన్న పిటిషన్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో స్వాతంత్ర్యానంతరం 75వ రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇటువంటి సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించడం అభినందనీయమన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అత్యవసర పరిస్థితులు అమలులో ఉన్నప్పుడు రాజ్యాంగ సవరణ ద్వారా పీఠికలో సామ్యవాద, లౌకిక పదాలను అదనంగా చేర్చారన్నారు. 1976లో జరిగిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేసిన అంశాలను ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత జనతా పార్టీ అధికారంలోకి వచ్చి లౌకిక, సామ్యవాద పదాలను సమర్థించిందన్నారు. లౌకిక సామ్యవాద పదాలపై అభ్యంతరాలు తెలుపుతూ బీజేపీ రాజ్యసభ మాజీ సభ్యులు సుబ్రహ్మణ్యస్వామి, బీజేపీ అశ్విన్ ఉపాధ్యాయ, బలరాం సింగ్ విడివిడిగా పిటీషన్లు దాఖలు చేశారన్నారు. ఈ పిటిషన్ లపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం ఈ నెల 22న రిజర్వ్ ఉంచిన తీర్పును సోమవారం తోసి పుచ్చుతూ కీలకతీర్పును వెలవరించిందన్నారు. ఈ తీర్పుపై సీపీఐ జిల్లా సమితి హర్షం వ్యక్తం చేస్తున్నదన్నారు.

## భారత రాజ్యాంగం ప్రపంచాకే ఆదర్శం

### - అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం
### - మున్సిపల్ చైర్మన్ బలరాం రెడ్డి



ప్రజాభూమి, హిందూపురం

భారత రాజ్యాంగ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శమని స్థానిక మున్సిపల్ చైర్మన్ బలరామి రెడ్డి పేర్కొన్నారు. 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా మంగళవారం మున్సిపల్ ఉద్యోగులు, వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం బాలరామిరెడ్డి మాట్లాడుతూ, భారత దేశంలో పరిపాలన ఎలా జరగాలి, ప్రజాస్వామ్య వ్యవస్థను ఎలా పటిష్టం చేయాలి తదితర ఎన్నో అంశాలను క్రోడీకరించి రాజ్యాంగంను డాక్టర్ అంబేద్కర్ ఎంతో దూర దృష్టితో రూపొందించి ఆదర్శంగా నిలిచారాన్నారు. 12 సంవత్సరాల, 11 నెలలు, 18 కాలం పాటు శ్రమించి జీవం పోశారన్నారు. ప్రపంచమే తల వంచేలా భారత రాజ్యంను రూపకల్పన చేసిన మహనీయుల కృషి అమోఘమన్నారు బాలరామిరెడ్డి. అందువల్లే భారత దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా స్వామ్య దేశంగా పేరు ప్రతిష్టలు సాధిస్తోందన్నారు.

## 30న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

### ఎంపీడీవో అలివేలి

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండలంలోని అన్ని గ్రామాల లో ప్రతినెల 1వ తారీఖున అందించే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను నవంబర్ 30వ తారీఖున పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో అలివేలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటవ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో శనివారము ఉదయం 6 గంటల నుండి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎవరు కూడా సచివాలయాలు,కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ఇంటి వద్దకే వచ్చి పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అనివార్య కారణాలవల్ల ఏమైనా సమస్యలు వస్తే తిరిగి రెండవ తేదీ పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## ఆటోల ఓవర్ లోడింగ్ పై కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్

ప్రజాభూమి, అనంతపురము

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో జిల్లాలో ప్రతీ ప్యాసింజర్ ఆటోను పోలీసులు క్షుణ్ణంగా చెక్ చేస్తున్నారు. మంగళవారం కూడా చెకింగ్ కొనసాగింది. ఓవర్ లోడింగ్ ఉన్న వాహనాలను గుర్తించి ప్రయాణీకులను దింపి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గమ్యం చేరుకునేలా పోలీసులు సూచనలు చేస్తున్నారు. "ప్రయాణం కాదు ముఖ్యం... సురక్షితంగా గమ్యం చేరుకోవడం, ప్రాణాలు ముఖ్యమని" దిశానిర్ధేశం గావిస్తున్నారు. సర్వీస్ రోడ్ నుండి మెయిన్ రోడ్లపైకి వెళ్లేటప్పుడు, జంక్షన్లలో వెళ్లేటప్పుడు అటు ఇటు చూసి వెళ్లాలని పోలీసులు ఆటో నిర్వాహకులకు తెలియజేస్తున్నారు. రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని ఆటోలు, తదితర వాహన చోదకులపై చట్టపరమైన చర్యలను పోలీసులు తీసుకుంటున్నారు.



## రాజ్యాంగంలోని పీఠిక ఒక పవిత్ర గ్రంథం: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగంలోని పీఠిక ఒక పవిత్ర గ్రంథం అని, భారతదేశంలో మనం పుట్టామంటే ఎన్నో జన్మల పుణ్యఫలం, మన తల్లిదండ్రులు చేసిన పుణ్యంతో మనం జన్మించామని అన్నారు.

మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలు పర్యటించానని భారతదేశంలో 24 రాష్ట్రాలు పర్యటించానని, ఐదు నుండి ఏడు దేశాలను పర్యటించాలని వేరే దేశాలలో పర్యటించినప్పుడు మనం గమనిస్తే వివిధ రకాల ఆంక్షలు ఉంటాయని, అది మన భారతదేశంలో మనం ఎంత స్వేచ్ఛతో, ఆనందంగా ఉన్నామని తెలుస్తుందని అన్నారు. కొన్ని దేశాలలో భూమి కొనుగోలు చేయడానికి వీలు కాదని ప్రభుత్వం వారి నివాస గృహాలను ఏర్పాటు చేసి





ఇస్తారని దానిలో ఉండాల్సిన పరిస్థితులు ఉంటాయని, మరొక దేశంలో అక్కడి ధర్మాన్ని పాటించాలని, మరొక దేశంలో కొన్ని సంవత్సరాలు ఆర్మీలో పని చేసే విధంగా ఉంటుందని, ఇంకొన్ని దేశాలలో ఇలాంటి పండలే పండించాలని, కొన్ని దేశాలలో కొన్ని నేరాలు జరిగితే శిక్షలు కూడా ఉండవని ఇలా ఒక్కొక్క దేశంలో ఒక్కొక్క నియమ నిబంధనలు లోబడి బతికే విధంగా ఉంటాయని అన్నారు. అదే ఏదైనా దేశంలో సర్వతో ముఖాభివృద్ధి హక్కుల,స్వేచ్ఛగా,ఆనందంగా ఉండ కలిగి మన భారత దేశం అని అన్నారు. దానికి కారణం మన భారతదేశ రాజ్యాంగం అని, అదేవిధంగా ఈరోజు రాజ్యాంగంలో రాసినటువంటి అంశాలను నేరుగా జిల్లా కలెక్టర్ గా ఆ బాధ్యతలను నిర్వర్తించడంలో ఆ దేవుడు నాకు గొప్ప అవకాశం ఇచ్చాడని, ఈ విషయంలో గర్వపడే విధంగా ఉందని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరూ పాటించే విధంగా ఉండాలని అలా పాటించనప్పుడు ప్రజలకు ప్రయోజనం, లాభం అభివృద్ధి కలగదని తెలిపారు. భారత దేశంలో పుట్టిన వారికి, భారతదేశంలో పౌరసత్వం కలిగి ఉన్న వారికి మన భారత రాజ్యాంగం నందు పొందుపరచిన విషయాలలో వర్తిస్తాయని రాశారని గుర్తు చేశారు.ఒక కులం, తెగ,వర్గానికి,ఒక ప్రాంతానికి అనికాకుండా అందరికీ వర్తించే విధంగా వారి హక్కులను తెలియజేసే విధంగా ఎలాంటి అనుమానాలు రాకుండా స్పష్టంగా ఈ రాజ్యాంగ గ్రంథంలో రాశారని తెలియజేశారు. ఇది మన భారతదేశానికి ఒక పవిత్రమైన గ్రంథం అని అన్నారు. అలాగే కలెక్టర్ కార్యాలయం నుంచి మంచి పరిపాలన అందించే విధంగా జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని జిల్లాలో చేపట్టుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు అందించే విధంగా ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ.. భారత దేశం లక్షలాదిమంది స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమని స్వతంత్రం వచ్చిన మనం మనలను పాలించుకోవడానికి అవకాశం వచ్చిందని అన్నారు. గతంలో చాలా దేశాలలో వివిధ రకాల పాలనలను గమనించి, పరిశీలించడం జరిగిందని ఈ క్రమంలో ప్రతి ఒక్కరికి న్యాయ, స్వేచ్ఛ,సమానత్వం హక్కులు కల్పించాలని ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తయారు చేసినది భారత రాజ్యాంగం పీఠిక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల,డిపిఎం ఆనంద్, కలెక్టర్ కార్యాలయం ఏ ఓ అలెగ్జాండర్,కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు , ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ పి.గురుస్వామి శెట్టి, మెజిస్టీరియల్ విభాగం సూపరింటెండెంట్ వసంతలత, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, కలెక్టరేట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677